నమస్తే హైదరాబాద్

మీ గళం.. మా కలం...

NAMASTHE HYDERABAD

తెలుగు దిన పత్రిక

RNI No: APTEL/2012/45237

రంగారెడ్డి Rangareddy | శుక్రవారం 13-11-2026 FRIDAY 13-11-2026 | సంపుటి: 15 Volume: 15 | సంచిక: 153 Issue : 153 | పేజీలు : 8 Page's: 8 | వెల: 3/- Rs: 3/-

కోపం తెచ్చుకునే హక్కు ఎవరికైనా ఉండొచ్చు కానీ ఆ కోపంలో క్రూరంగా ప్రవర్తించే హక్కు మాత్రం ఎవరికీ లేదు

- స్వామి వివేకానంద

పాత కేసులో కోర్టుకు హాజరైన సీఎం రేవంత్ రెడ్డి

- నాంపల్లి ప్రజాప్రతినిధుల కోర్టుకు హాజరైన సీఎం రేవంత్ రెడ్డి
- గత ప్రభుత్వ హయాంలో నమోదైన కేసులో వాంగ్మూలం నమోదు
- 2021 నాగార్జున సాగర్ ఉపఎన్నిక ప్రచారంలో నిబంధనల ఉల్లంఘన అభియోగం
- గతంలో ఏడు కేసుల విచారణ నిమిత్తం కోర్టుకు హాజరైన రేవంత్



హైదరాబాద్ (నమస్తే హైదరాబాద్) తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురువారం హైదరాబాద్ నాంపల్లిలోని ప్రజాప్రతినిధుల ప్రత్యేక కోర్టుకు హాజరయ్యారు. గత ప్రభుత్వ హయాంలో తనపై నమోదైన పాత కేసుల విచారణ ప్రక్రియలో భాగంగా ఆయన న్యాయస్థానం ఎదుట హాజరయ్యారు.

2021లో నాగార్జున సాగర్ శాసనసభ నియోజకవర్గానికి జరిగిన ఉపఎన్నికల ప్రచార సమయంలో కోవిడ్ నిబంధనలను ఉల్లంఘించారనే ఆరోపణలపై రేవంత్ రెడ్డిపై ఒక కేసు నమోదైంది.

మిగతా 2లో...

‘22ఏ దరఖాస్తుల్లో ఒక్కటి కూడా పెండింగ్‌లో ఉండొద్దు’


- కలెక్టర్లకు మంత్రి పొంగులేటి ఆదేశం
- 22ఏ భూ సమస్యల పరిష్కారం మేరకు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కలెక్టర్లకు ఆదేశాలు జారీచేశారు. ?
- ఈ భూములకు సంబంధించి ఇప్పటివరకు వచ్చిన దరఖాస్తులను యుద్ధప్రాతిపదికన పరిష్కరించాలన్నారు.



హైదరాబాద్ (నమస్తే హైదరాబాద్) ఏళ్ల తరబడి అపరిష్కృతంగా ఉన్న 22ఏ భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపడమే ప్రభుత్వ లక్ష్యమని రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వ్యాఖ్యానిం చారు. ఆ దిశగా సర్కారు తీసుకున్న నిర్ణయాలను వేగవంతంగా, క్షేత్రస్థాయిలో పకడ్బందీగా అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఫలితంగా దరఖాస్తుదారులకు ఉపశమనం కల్పిస్తున్నట్లు వివరించారు. 22ఏ సమస్యల పరిష్కారానికి ఇటీవల కాలంలో ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు క్షేత్రస్థాయిలో అమలు పరిష్కారంలో ఎదురవుతున్న సమస్యలు తదితర అంశాలపై సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. హైదరాబాద్, రంగారెడ్డి, సంగారెడ్డి, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాల కలెక్టర్లు, రిజిస్ట్రార్లతో మంత్రి పొంగులేటి చర్చించారు. 22ఏ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలన్న సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్?రెడ్డి రాష్ట్ర శాసనసభలో ఇచ్చిన హామీలకు అనుగుణంగా కీలక చర్యలు తీసుకున్నట్లు మంత్రి వివరించారు. జీవో 118, జీవో 76లకు సంబంధించి మెమోలు

మిగతా 2లో...

రాష్ట్రంలో భారీగా ఐపీఎస్‌ల బదిలీలు



- హైదరాబాద్ సీపీగా మహేశ్ భగవత్

హైదరాబాద్ (నమస్తే హైదరాబాద్) తెలంగాణలో సీనియర్ ఐపీఎస్ అధికారులను రాష్ట్ర ప్రభుత్వం బదిలీ చేసింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్‌జాజు ఉత్తర్వులు జారీ చేశారు. హైదరాబాద్ పోలీస్ కమిషనర్‌గా మహేశ్‌భగవత్‌ను నియమించిన ప్రభుత్వం, ప్రస్తుత కమిషనర్ సజ్జనర్‌కు ఫైర్, డిజాస్టర్ రెస్పాన్స్ విభాగాలతోపాటు ఎస్పీఎఫ్ డీజీగా అదనపు బాధ్యతలు అప్పగించింది.పౌరసరఫరాల శాఖ కమిషనర్‌గా నాగిరెడ్డిని నియమించింది. ఇప్పటివరకు

మిగతా 2లో...

హైదరాబాద్ వేదికగా మార్స్ జీసీసీ విస్తరణ..

జెన్‌పాక్ట్‌తో కీలక భాగస్వామ్యం

- హైదరాబాద్‌లో మార్స్ జీసీసీ కేంద్రం ప్రారంభం
- మంత్రి శ్రీధర్ బాబు చేతుల మీదుగా ప్రారంభోత్సవం
- జెన్‌పాక్ట్ భాగస్వామ్యంతో సరికొత్త కేంద్రం ఏర్పాటు



హైదరాబాద్ : హైదరాబాద్ నగరం గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లకు (జీసీసీ) ప్రధాన కేంద్రంగా ఎదుగుతున్న క్రమంలో మరో ప్రముఖ అంతర్జాతీయ సంస్థ ఇక్కడ తన కేంద్రాన్ని ఏర్పాటు చేసింది. ప్రఖ్యాత సంస్థ 'మార్స్' (మిఠీతం), ఐటీ సేవల సంస్థ 'జెన్‌పాక్ట్') భాగస్వామ్యంతో ఏర్పాటు చేసిన సరికొత్త గ్లోబల్ కేపబిలిటీ సెంటర్‌ను గురువారం తెలంగాణ ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు అధికారికంగా ప్రారంభించారు. ఈ సరికొత్త కేంద్రం ప్రస్తుతం 60,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో కార్యకలాపాలు మొదలుపెట్టింది. ప్రారంభ దశలో భాగంగా 400 నుంచి 525

మిగతా 2లో...

తెలంగాణ రైతులకు తెలుగులోనే ఏఐ వ్యవసాయ సలహాలు



హైదరాబాద్, (నమస్తే హైదరాబాద్) రాష్ట్రంలోని రైతులకు తెలంగాణ ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. ఇక తెలుగులోనే ఏఐ ఆధారిత వ్యవసాయ సలహాలను వారికి ఇవ్వనుంది. అందుకోసం తెలంగాణలో భారత్ విస్తార్ సేవల అమలుకు వ్యవసాయ శాఖ, ఎన్ఐఎస్‌జీ మధ్య అవగాహన ఒప్పందం కుదిరిందని ఆ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించారు. దీంతో రైతు ముంగిటకే ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం తీసుకెళ్తామని అన్నారు. ఏఐతో ముందుగానే పంట సమస్యల గుర్తింపు.. తద్వారా నష్టాల నివారణ సాధ్యమవుతుందని తెలిపారు. ఈ సాంకేతికతతో వ్యవసాయ రంగంలో సమూల మార్పులకు శ్రీకారం చుడుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. రైతులకు ఆరు కీలక వ్యవసాయ సేవలు.. ఒకే డిజిటల్ వేదికపైకి వస్తాయని వివరించారు.గురువారం హైదరాబాద్‌లో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ.. సాగు వ్యయం తగ్గించి.. దిగుబడులు, రైతుల ఆదాయం పెంచడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. రైతుల ప్రశ్నలకు ఏఐ వాయిస్ అసిస్టెంట్ 'భారత' ద్వారా సమాధానాలు ఇస్తుందని తెలిపారు. పంటల సాగు, వాతావరణం, చీడ పీడలు, నేల ఆరోగ్యంపై శాస్త్రీయ

మిగతా 2లో...

బెస్ట్ క్లీన్ సిటీగా నిలిచిన జీహెచ్ఎంసీ

- రాష్ట్రపతి ముర్ము చేతుల మీదుగా అవార్డు ప్రదానం



హైదరాబాద్ (నమస్తే హైదరాబాద్) తెలంగాణలో ఉత్తమ స్వచ్ఛ నగరంగా గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) నిలిచింది. కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ నిర్వహించిన స్వచ్ఛ సర్వేక్షణ్ 2025-26లో హైదరాబాద్‌కు దక్కిన ఈ అవార్డును బుధవారం దిల్లీలోని విజ్ఞాన్‌భవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము చేతుల మీదుగా రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, హెచ్ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీకర్ణన్?లు అందుకున్నారు.జాతీయ స్థాయిలో మెంటార్-మెంటీ సిటీస్, స్వచ్ఛ నగరాల లీగ్, 10 లక్షలకు పైగా, 3 నుంచి 10 లక్షలు, 50 వేల నుంచి 3 లక్షలు, 20 వేల నుంచి 50 వేలు, 20 వేలలోపు జనాభా, నదీ, సముద్ర తీరం, హిమాలయ ప్రాంత నగరాల కేటగిరీల్లో తొలి 3 స్థానాల్లో నిలిచిన పట్టణ స్థానిక సంస్థలకు భారత రాష్ట్రపతి ముర్ము అవార్డులు ప్రదానం చేశారు. అర్హత ఉన్న విభాగాల్లో ఏ కేటగిరీలోనూ తెలంగాణ తొలి మూడు స్థానాలను దక్కించుకోలేకపోయింది.10

మిగతా 2లో...

ముప్పు ఏ రూపంలో వచ్చినా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండండి.



న్యూ ఢిల్లీ (నమస్తే హైదరాబాద్) యుద్ధాల తీరు మారుతున్నదని, ఈ నేపథ్యంలో ఏ రూపంలోనైనా ముప్పు పొంచి ఉండవచ్చని రక్షణమంత్రిరాజ్‌నాథ్ సింగ్ అన్నారు. వాటిని ఎదుర్కొ నేందుకు, ఆకస్మిక దాడులు నిర్వహి ంచేందుకు సర్వసన్నద్ధంగా ఉండా లని సైన్యానికి పిలుపుని చ్చారు. ఢిల్లీ లో నిర్వహించిన వైమానిక దళ కమాండర్ల సమావేశ ంలో ఆయన మాట్లాడారు. రక్షణ, ప్రతిదాడుల విషయంలో అధునాతన పద్ధతులను బలోపేతం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.నిఘా, పర్యవేక్షణ సామ ర్థ్యాలను నిరంతరం పెంచుకోవాలని, ముప్పును ముందే పసిగట్టి నష్టం సంభవించకుండా

ఏపీకి పెట్టుబడుల వరద

తొలిరోజే రూ.1.57 లక్షల కోట్ల ఒప్పందాలు



అమరావతి,(నమస్తే హైదరాబాద్) ఆంధ్రప్రదేశ్‌కు భారీగా పెట్టుబడులు తరలివస్తున్నాయి. విశాఖపట్నం వేదికగా జరుగుతున్న సీఐఐ 31వ భాగస్వామ్య సదస్సు తొలిరోజే రాష్ట్రానికి భారీ పెట్టుబడులు వచ్చాయి. మంత్రి నారా లోకేశ్ సమక్షంలో పారిశ్రామికవేత్తలు ఏపీ ప్రభుత్వంతో భారీగా అవగాహనా ఒప్పందాలు కుదుర్చుకున్నారు. మొత్తం రూ.1,57,607 కోట్ల విలువైన 35 ఒప్పందాలు జరగ్గా.. వీటి ద్వారా రాష్ట్రంలో 52,956 మందికి ఉద్యోగావకాశాలు లభించనున్నాయి. 30 ఎంఓయూలు, 5 జీఓల ద్వారా ఈ పెట్టుబడులు రానున్నాయి. దీంతో రాష్ట్ర పారిశ్రామిక రంగంలో కొత్త అవకాశాలకు మార్గం ఏర్పడనుంది.

మెగా ఇంజనీరింగ్, క్లీన్ మ్యాక్స్ భారీ పెట్టుబడులు..

ఈ సదస్సులో రెన్యువబుల్ ఎనర్జీ, మౌలిక సదుపాయాలు, ఏరోస్పేస్, హెల్త్‌కేర్, పర్యాటక రంగాల్లో పెట్టుబడులు పెట్టేందుకు సంస్థలు ఆసక్తి చూపించాయి. మెగా ఇంజనీరింగ్ సంస్థ మూడు ఎంఓయూల ద్వారా ఏకంగా రూ.39,400 కోట్ల పెట్టుబడులకు ఒప్పందం చేసుకుంది. ఈ సంస్థ పెట్టుబడులతో 12,940 ఉద్యోగాలు అందుబాటులోకి రానున్నాయి. రష్మీ మెటలర్జికల్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ రూ.18,500 కోట్ల పెట్టుబడికి ముందుకొచ్చింది. క్లీన్ మ్యాక్స్ ఎనర్జీ సొల్యూషన్స్ లిమిటెడ్ పునరుత్పాదక ఇంధన రంగంలో

మిగతా 2లో...

ఏపీ లిక్కర్ కేసులో కీలక మలుపు.. ఇద్దరి బెయిల్ రద్దుకు ఈడీ పిటిషన్



- ఏపీ లిక్కర్ కేసులో కీలక పరిణామం
- నిందితులు రాజ్ కసిరెడ్డి, వాసుదేవరెడ్డి బెయిల్ రద్దుకు పిటిషన్

హైదరాబాద్(నమస్తే హైదరాబాద్) తరుణంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో ప్రధాన నిందితులుగా ఉన్న రాజ్ కసిరెడ్డి, దొంతిరెడ్డి వాసుదేవరెడ్డిలకు మంజూరైన బెయిల్‌ను రద్దు చేయాలని కోరుతూ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) తెలంగాణ హైకోర్టును ఆశ్రయించింది.

మిగతా 2లో...

జియో తరహాలోనే గ్రీన్ ఎస్ఎమ్ వ్యూహం

- కొత్తగా వచ్చిన గ్రీన్ ఎస్ఎమ్ క్యాబ్ సర్వీసులపై ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఫైర్
- గతంలో జియో తరహాలోనే మార్కెట్‌ను గుత్తాధిపత్యం చేసేందుకు సంస్థ ప్రయత్నిస్తోందని ఆరోపణ
- రాష్ట్రంలో సుమారు 6 లక్షల మంది ఆటో, క్యాబ్ డ్రైవర్ల ఉపాధి ప్రమాదంలో పడుతుందని ఆందోళన



హైదరాబాద్: (నమస్తే హైదరాబాద్) హైదరాబాద్‌లో కొత్తగా కార్యకలాపాలు ప్రారంభించిన 'గ్రీన్ ఎస్ఎమ్' ఎలక్ట్రిక్ క్యాబ్ సంస్థ తీరుపై బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్

మిగతా 2లో...

సంపాదకీయం

ఆది నుంచే ఆశలు ఆవిరి!

● తెలంగాణ ప్రజల ఆకాంక్షలు.. పాలకుల హామీలు..
ఆచరణలో కనిపించని మార్పులు



తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు వెనుక దశాబ్దాల పోరాటం, వేలాది మంది త్యాగాలు, కోట్లాది ప్రజల ఆకాంక్షలు ఉన్నాయి. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడితే తమ జీవితాల్లో వెలుగులు నిండుతాయని, నిరుద్యోగులకు ఉద్యోగాలు వస్తాయని, రైతుల కష్టాలు తీరుతాయని, విద్య, వైద్యం అందుబాటులోకి వస్తాయని ప్రజలు ఆశించారు. నీళ్లు, నిధులు, నియామకాలే ప్రధాన నినాదాలుగా సాగిన ఉద్యమం రాష్ట్ర ఆవిర్భావంతో ఒక కీలక మలుపు తిరిగింది. కానీ ప్రజలు కన్న కలలు, పాలకులు ఇచ్చిన హామీలు, క్షేత్రస్థాయిలో సాధించిన ఫలితాల మధ్య అంతరం ఇప్పటికీ చర్చనీయాంశంగానే ఉంది.ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తొలి రోజుల్లో ప్రజల్లో ఎన్నో ఆశలు చిగురించాయి. ఉమ్మడి రాష్ట్రంలో ఎదురైన వివక్షకు ముగింపు పలికి, తెలంగాణ వనరులు తెలంగాణ ప్రజల అభివృద్ధికే వినియోగిస్తారని ఆశించారు. గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయని, సాగునీటి సమస్య పరిష్కారమవుతుందని, యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని భావించారు. ముఖ్యంగా ఉద్యమంలో చురుకుగా పాల్గొన్న యువత తమ భవిష్యత్తుపై ఎన్నో కలలు కన్నారు. అయితే రాష్ట్రం ఏర్పడినంత మాత్రాన ప్రజల జీవితాల్లో తక్షణ మార్పు రాదనే వాస్తవం క్రమంగా స్పష్టమైంది.తెలంగాణ ఏర్పడిన తరువాత తొలి పదేళ్లు బీఆర్ఎస్ పాలన సాగింది. ఈ కాలంలో ప్రభుత్వం అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేసింది. మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, రైతుబంధు, రైతుబీమా, సాగునీటి ప్రాజెక్టులు వంటి కార్యక్రమాలు ప్రజలకు చేరువయ్యాయి. విద్యుత్ సరఫరా, సాగునీటి విస్తరణలోనూ కొన్ని మార్పులు చోటుచేసుకున్నాయి. హైదరాబాద్ నగరం పెట్టుబడులు, ఐటీ రంగం, రియల్ ఎస్టేట్ అభివృద్ధితో దేశవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు పొందింది. అయినప్పటికీ ఉద్యోగాల భర్తీ, ప్రభుత్వ విద్య, వైద్యం, గ్రామీణ ఉపాధి వంటి రంగాల్లో ప్రజల ఆశించిన స్థాయి మార్పు రాలేదనే విమర్శలు కొనసాగాయి.ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో అత్యంత కీలకంగా నిలిచిన అంశం నిరుద్యోగ సమస్య. తెలంగాణ వస్తే లక్షలాది ఉద్యోగాలు వస్తాయని యువత ఆశించింది. ప్రభుత్వ శాఖల్లో ఖాళీల భర్తీ కోసం నిరీక్షించింది. కానీ ఉద్యోగ నియామకాల ప్రక్రియలో జాప్యం, పరీక్షల నిర్వహణలో సమస్యలు, ప్రశ్నపత్రాల లీకేజీ ఆరోపణలు యువతను తీవ్ర నిరాశకు గురిచేశాయి. ఎన్నో సంవత్సరాలు చదువులకు, పోటీ పరీక్షల తయారీకి అంకితం చేసిన అభ్యర్థులు వయోపరిమితి దాటిపోతుందనే ఆందోళనకు గురయ్యారు. ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన యువతలోనే అసంతృప్తి పెరగడం పాలకులకు ఒక హెచ్చరికగా మారింది.రైతాంగం పరిస్థితి కూడా పరిశీలించాల్సిన అంశమే. రైతుబంధు, రైతుబీమా వంటి పథకాలు రైతులకు కొంత భరోసా కల్పించినప్పటికీ వ్యవసాయ రంగంలోని మూల సమస్యలు పూర్తిగా పరిష్కారం కాలేదు. పంటలకు గిట్టుబాటు ధర, పెట్టుబడి వ్యయం, నాణ్యమైన విత్తనాలు, ఎరువుల లభ్యత, సాగునీటి నిర్వహణ, పంటల కొనుగోలు వంటి సమస్యలు కొనసాగుతూనే ఉన్నాయి. చిన్న, సన్నకారు రైతులు అప్పుల ఊబి నుంచి బయటపడలేకపోతున్నారు. వ్యవసాయం లాభసాటిగా మారకపోవడంతో అనేక కుటుంబాలు ప్రత్యామ్నాయ ఉపాధి కోసం పట్టణాలకు వలస వెళ్తున్నాయి.రాష్ట్ర సంపద పెరుగుతున్న కొద్దీ ప్రజల జీవన ప్రమాణాలు కూడా మెరుగుపడాలి. కానీ అభివృద్ధి ఫలాలు సమాజంలోని అన్ని వర్గాలకు సమానంగా అందుతున్నాయా అనే ప్రశ్నకు పాలకులు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉంది. హైదరాబాద్‌లో అంతర్జాతీయ స్థాయి నిర్మాణాలు, భారీ పెట్టుబడులు, రహదారులు, ఐటీ సంస్థలు కనిపిస్తున్నప్పటికీ మారుమూల గ్రామాల్లో తాగునీరు, రహదారులు, పాఠశాలలు, ఆసుపత్రుల కోసం ప్రజలు ఎదురుచూడాల్సిన పరిస్థితి ఉంది. నగర అభివృద్ధి ఎంత ముఖ్యమో గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కూడా అంతే ముఖ్యం.ప్రభుత్వ విద్యారంగం పరిస్థితి ప్రత్యేకంగా ఆందోళన కలిగిస్తోంది. పేద, మధ్యతరగతి కుటుంబాల పిల్లలకు నాణ్యమైన విద్య అందించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు, ఉపాధ్యాయుల నియామకాలు, తరగతి గదులు, ప్రయోగశాలలు, మరుగుదొడ్లు వంటి అంశాలకు తగిన ప్రాధాన్యత ఇవ్వాలి. విద్యార్థులకు పౌష్టికాహారం, నాణ్యమైన బోధన అందుబాటులో ఉండాలి. ప్రభుత్వ విద్య బలహీనపడితే పేద కుటుంబాలపై ప్రైవేటు విద్యా సంస్థల ఆర్థిక భారం మరింత పెరుగుతుంది.వైద్యరంగంలోనూ ప్రజల అవసరాలకు అనుగుణంగా మార్పులు రావాలి. ప్రతి జిల్లాలో నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులో ఉండాలి. ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యులు, నర్సులు, సాంకేతిక సిబ్బంది కొరత లేకుండా చూడాలి. గ్రామీణ ప్రాంతాల్లో అత్యవసర వైద్య సేవలు అందుబాటులోకి రావాలి. పేద ప్రజలు చిన్నచిన్న అనారోగ్య సమస్యలకే ప్రైవేటు ఆసుపత్రులను ఆశ్రయించి అప్పులపాలవుతున్న పరిస్థితి మారాలి. ఆరోగ్యం అనేది ప్రభుత్వాల దయాదాక్షిణ్యాలపై ఆధారపడే అంశం కాదు. ప్రతి పౌరుడికి అందాల్సిన ప్రాథమిక హక్కు.ఇక తెలంగాణలో అధికార మార్పిడి కూడా ప్రజల ఆశలకు కొత్త ఊపిరి పోసింది. 2023 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలతో ప్రజల ముందుకు వచ్చింది. బీఆర్ఎస్ పాలనపై ఉన్న అసంతృప్తి, మార్పు కావాలనే ఆకాంక్ష కాంగ్రెస్ విజయానికి దోహదపడ్డాయి. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీల అమలుపై దృష్టి సారించింది. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఆరోగ్యశ్రీ పరిమితి పెంపు, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా వంటి పథకాలను అమలు చేసే ప్రయత్నం చేసింది. అయితే ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నింటినీ పూర్తిస్థాయిలో అమలు చేయడం ప్రభుత్వానికి ఆర్థికంగా, పరిపాలనాపరంగా పెద్ద సవాలుగా మారింది.ప్రజలకు హామీలు ఇవ్వడం ఒక ఎత్తయితే వాటిని ఆచరణలోకి తీసుకురావడం మరో ఎత్తు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, అప్పుల భారం, ఆదాయ వనరులు, సంక్షేమ పథకాల వ్యయం వంటి అంశాలను సమన్వయం చేసుకుంటూ పాలన సాగించాల్సి ఉంటుంది. అదే సమయంలో ఆర్థిక ఇబ్బందులను కారణంగా చూపి ప్రజలకు ఇచ్చిన హామీలను నిర్లక్ష్యం చేయకూడదు. అభివృద్ధి, సంక్షేమం రెండింటికీ సమాన ప్రాధాన్యత ఇవ్వడం ప్రభుత్వ బాధ్యత.ప్రజాస్వామ్యంలో ఎన్నికల సమయంలో ప్రజలు తమ ఆశలు, ఆకాంక్షలను ఓటు రూపంలో వ్యక్తం చేస్తారు. అధికారంలోకి వచ్చిన పార్టీ ఆ విశ్వాసాన్ని నిలబెట్టుకోవాలి. గత ప్రభుత్వం చేసిన తప్పులను విమర్శించడం మాత్రమే కొత్త ప్రభుత్వానికి సరిపోదు. గతంలో ఎందుకు సమస్యలు పరిష్కారం కాలేదో గుర్తించి, వాటికి శాశ్వత పరిష్కారాలు చూపించాలి. గత పాలనలో జరిగిన మంచి పనులను కొనసాగిస్తూ, లోపాలను సరిదిద్దుకుంటూ ముందుకు సాగాలి. రాజకీయ కక్షలు, విమర్శలు, ప్రతివిమర్శల కంటే ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన లక్ష్యంగా ఉండాలి.

(మొదటి పేజీ తరువాయి)

పాత కేసులో కోర్టుకు హాజరైన సీఎం రేవంత్ రెడ్డి

అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఆ సమయంలో, 2021 ఏప్రిల్ 11న నల్గొండ జిల్లా పెద్దవూర మండలంలోని చలకుర్తి గ్రామంలో నిర్వహించిన ఉపఎన్నిక ప్రచారంలో రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఆ సందర్భంలో మాస్క్ ధరించలేదని, ఇతర కోవిడ్ నిబంధనలు పాటించలేదని ఆరోపిస్తూ పోలీసులు ఆయనపై కేసు నమోదు చేశారు. ఈ కేసు విచారణలో భాగంగా క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ (జఛీఝ) సెక్షన్ 313 కింద న్యాయస్థానం సీఎం రేవంత్ రెడ్డి స్టేట్‌మెంట్‌ను రికార్డు చేసింది.గత ప్రభుత్వ హయాంలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి (కోడ్), కోవిడ్ నిబంధనల ఉల్లంఘనకు సంబంధించి రేవంత్ రెడ్డిపై రాష్ట్రవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో ఇలాంటి కేసులు నమోదయ్యాయి. ఇందులో భాగంగా 2026 ఫిబ్రవరి 28న కూడా గత ప్రభుత్వ కాలంలో నమోదైన ఏడు కేసులకు సంబంధించి ఆయన ప్రజాప్రతినిధుల కోర్టుకు హాజరయ్యారు. ఆ కేసులు ప్రధానంగా 2019 హుజూర్‌నగర్ ఉపఎన్నిక, 2021లో కోవిడ్ సమయంలో నిర్వహించిన బహిరంగ సభలకు సంబంధించినవి.2019 హుజూర్‌నగర్ ఉపఎన్నిక ప్రచారంలో కాంగ్రెస్ అభ్యర్థికి మద్దతుగా సుమారు 40 వాహనాలు, డీజే సౌండ్ సిస్టమ్‌లతో ర్యాలీ నిర్వహించారనే అభియోగాలపై రేవంత్ రెడ్డితో పాటు అప్పటి ఎంపీ నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డిపై కూడా కేసులు నమోదయ్యాయి. అయితే, హుజూర్‌నగర్ ఉపఎన్నికల కోడ్ ఉల్లంఘన ఆరోపణలపై నమోదైన ఒక క్రిమినల్ కేసును గతంలోనే తెలంగాణ హైకోర్టు కొట్టివేసింది. గరిడేపల్లి పోలీస్ స్టేషన్‌లో నమోదైన ఆ కేసులో రేవంత్ రెడ్డిని రెండో నిందితుడిగా (ూ2), అప్పటి ఎంపీ ఉత్తమ్ కుమార్ రెడ్డిని మొదటి నిందితుడిగా (ూ1) పేర్కొన్నారు. ఎన్నికల అధికారుల నుంచి ముందస్తు అనుమతి లేకుండా 2019 అక్టోబర్ 19న పోనుగోడు మండలంలో ప్రచార సభ నిర్వహించారంటూ పోలీసులు ఐపీసీ సెక్షన్ 188 కింద కేసు నమోదు చేసి, హైదరాబాద్‌లోని ఎక్సైజ్ కేసుల ప్రిన్సిపల్ స్పెషల్ జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టులో ఛార్జిషీట్ దాఖలు చేశారు.ఈ కేసుపై విచారణ జరిపిన హైకోర్టు, నిబంధనలను ఉద్దేశపూర్వకంగా ఉల్లంఘించినట్లు ఎలాంటి బలమైన ఆధారాలు ఛార్జిషీట్‌లో లేవని, ఈ కేసు చట్టపరంగా నిలబడదని స్పష్టం చేస్తూ కేసును కొట్టివేసింది. రేవంత్ రెడ్డి దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌పై హైకోర్టు ఈ మేరకు తీర్పునిచ్చింది. తాజాగా నాగార్జున సాగర్ ఉపఎన్నిక నాటి పాత కేసు విచారణలో భాగంగా సీఎం రేవంత్ రెడ్డి న్యాయస్థానానికి హాజరై తన వాంగ్మూలాన్ని నమోదు చేశారు.

‘22ఏ దరఖాస్తుల్లో ఒక్కటి కూడా

జారీచేసినట్లు తెలిపారు. 22ఏ నిషేధిత జాబితాలో ఉన్నప్పటికీ జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ, డీటీసీపీ, మున్సిపల్ అనుమతులు కలిగిన ఇళ్లు, ప్లాట్లు, ఫ్లాట్ల రిజిస్ట్రేషన్లకు అనుమతులు ఇచ్చినట్లు పేర్కొన్నారు. యూఎల్‌సీ దరఖాస్తుల పరిష్కారం, నాలా ప్రక్రియ పూర్తికాని పట్టా భూముల సమస్యల పరిష్కారం, జీవో 59 అమలు తదితర అంశాలకు సంబంధించి ప్రభుత్వం స్పష్టమైన ఉత్తర్వులు జారీ చేసిందన్నారు.ఈ మేరకు ఇప్పటిదాకా వచ్చిన దరఖాస్తులన్నింటినీ యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించాలని, ఏ ఒక్క అర్జీ కూడా పెండింగ్‌లో ఉండటానికి వీల్లేదని అధికారులను మంత్రి ఆదేశించారు. ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులను పకడ్బందీగా అమలు చేయాల్సిన బాధ్యత కలెక్టర్లదేనని మంత్రి స్పష్టం చేశారు.

రాష్ట్రంలో భారీగా ఐపీఎస్‌ల బదిలీలు

స్టీఫెన్ రవీంద్రకు ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ డైరెక్టర్‌గా బాధ్యతలు అప్పగించింది. మహిళా భద్రత, షీ టీమ్స్ డీజీగా సౌమ్యమిశ్రాకు బాధ్యతలు అప్పగించింది. స్వాతి లక్రాను జైళ్లశాఖ డీజీగా బదిలీ చేసింది.ఏసీబీ డైరెక్టర్ జనరల్?గా చారు సిన్హాఏసీబీ డైరెక్టర్ జనరల్ బాధ్యతలు చారు సిన్హా కు కేటాయించింది. గ్రేహౌండ్స్, ఆక్టోపస్ డీజీపీగా విక్రమ్ సింగ్‌మాన్, సంజయ్‌కుమార్‌జైన్‌కు ట్రైనింగ్‌అదనపు బాధ్యతలు అప్పగించింది. తెలంగాణ ఆర్టీసీ ఎండీగా అనిల్‌కుమార్ లా అండ్ ఆర్డర్ అదనపు డీజీపీగా అకున్ సబర్వాల్‌ను నియమించింది. ఏసీబీ డైరెక్టర్‌గా చంద్రశేఖర్‌రెడ్డి, మల్టీ జోన్-1 ఐజీపీగా కార్తికేయ, రైల్వే ఐజీపీగా రమేష్‌నాయుడు, టీజీ-టీమార్స్?లో జాయింట్ డైరెక్టర్‌గా జోయల్‌దేవిస్‌కు బాధ్యతలు అప్పగించింది. జోన్-7 డీఐజీగా చందన దీప్తి,ఇంటెలిజెన్స్ డీఐజీగా భాస్కరన్, జోన్-2 డీఐజీగా నారాయణనాయక్, డీఐజీ కోఆర్డినేషన్‌గా ఎల్.ఎస్.చౌహాన్, టీజీ-టీమార్స్ డిప్యూటీ డైరెక్టర్‌గా శ్రీ బాలాదేవి, హైదరాబాద్ సిటీ డీసీపీగా అరవిందబాబును ప్రభుత్వం నియమించింది.

బెస్ట్ క్లీన్ సిటీగా నిలిచిన

ప్రధాన అంశాల ఆధారంగారాష్ట్ర స్థాయి ఉత్తమ నగరాల్లో మాత్రం తెలంగాణలో గ్రేటర్ హైదరాబాద్ తొలి స్థానంలో నిలిచింది. పారిశుద్ధ్య నిర్వహణ, ఘన వ్యర్థాల నిర్వహణ, మురుగు నీటి శుద్ధి, ఇళ్ల నుంచి చెత్త సేకరణ, నగర పరిశుభ్రతలో ప్రజల భాగస్వామ్యం వంటి 10 ప్రధాన అంశాల ఆధారంగా చేపట్టిన మూల్యాంకనంలో జీహెచ్ఎంసీ మెరుగైన ఫలితాలను సాధించింది. పారిశుద్ధ్యం విషయంలో చేర్యాల, మంథని మున్సిపాలిటీలకు మెంటార్‌గా వ్యవహరించి వాటి పనితీరును మెరుగుపరిచింది.
పరిశుభ్రత విషయంలో ప్రజల అభిప్రాయాలు తీసుకోవాలి

ఏపీ లిక్కర్ కేసులో కీలక మలుపు..

కేసు దర్యాప్తును ప్రభావితం చేసే అవకాశం ఉందని ఈడీ తన పిటిషన్‌లో ఆందోళన వ్యక్తం చేసింది. ప్రధానంగా సాక్షులను ప్రలోభపెట్టడం లేదా బెదిరించడం ద్వారా విచారణకు ఆటంకం కలిగించే ప్రమాదం ఉందని న్యాయస్థానం దృష్టికి తీసుకెళ్లింది. నిందితులు బయట ఉండటం దర్యాప్తు సజావుగా సాగడానికి ఆటంకంగా మారుతుందని ఈడీ పేర్కొంది.ఏపీ లిక్కర్ కేసుకు సంబంధించిన మనీలాండరింగ్ ఆరోపణలపై ఈడీ ఇప్పటికే లోతైన విచారణ జరుపుతోంది. ఈ క్రమంలో నిందితుల బెయిల్‌ను రద్దు చేయాలని కోరుతూ న్యాయస్థానాన్ని ఆశ్రయించడం ప్రాధాన్యతను సంతరించుకుంది.

జియో తరహాలోనే

ప్రవీణ్ కుమార్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ఒక కంపెనీ తన వ్యాపార విస్తరణ కోసం స్థానిక ఆటో, క్యాబ్ డ్రైవర్ల పొట్ట కొట్టాలని చూస్తోందని ఆరోపించారు.
గ్రీన్ ఎస్ఎమ్ వ్యాపార వ్యూహాన్ని గతంలో టెలికాం రంగంలో జియో ప్రవేశంతో ఆయన పోల్చారు. “2016లో జియో అనే కంపెనీ ఫ్రీ డేటా, ఫ్రీ కాల్స్ అనే ఆఫర్‌తో ప్రజల ముందుకొచ్చింది. ఫ్రీ ఆఫర్‌తో జియో రాగానే ఎయిర్‌సెల్, టాటా డొకోమో, రిలయన్స్ టెలికమ్యూనికేషన్స్ వంటి కంపెనీలు కనుమరుగయ్యాయి. వొడాఫోన్, ఐడియా కలిసిపోయాయి. పోటీదారులంతా లేకుండా పోయాక లక్షల మంది కష్టమర్లు వచ్చాక జియో రేట్లు పెంచడం మొదలుపెట్టింది. ఇప్పుడు గ్రీన్ ఎస్ఎమ్ అనే కంపెనీ కూడా సరిగ్గా అదే చేయబోతోంది” అని పేర్కొన్నారు.

ముప్పు ఏ రూపంలో వచ్చినా ఎదుర్కొనేందుకు

అప్రమత్తంగా వ్యవహరించాలని రాజ్‌నాథ్ దిశానిర్దేశం చేశారు. శత్రువులు కోలుకోవడానికి సమయం ఇవ్వని సామర్థ్యాలను మన రక్షణ దళాలు పెంపొందించుకోవాలని, శత్రువులు ఉన్నపళంగా దాడి చేసినా వారి వ్యూహంలో చిక్కుకోకుండా ముందే అప్రమత్తమయ్యేలా బలంగా మారాలని సూచించారు. మన చర్యలు వారి ఊహకందని విధంగా ఉండాలన్నారు.గూఢచార, నిఘా యంత్రాంగాలను మరింత బలోపేతం చేసుకోవాలని, ఎలాంటి సవాలునైనా ఎదుర్కొనేందుకు ప్రతిక్షణం సిద్ధంగా ఉండాలని రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. ఈ సందర్భంగా ఉక్రెయిన్-రష్యా, ఇజ్రాయెల్-హమాస్ యుద్ధాల గురించి ఆయన ప్రస్తావించారు. ఆధునిక యుద్ధాల్లో రైఫిళ్ల కంటే డ్రోన్‌లు, ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్స్‌కు ప్రాధాన్యత ఏర్పడిందన్నారు. ఆత్మాహుతి డ్రోన్‌లు, నిఘా డ్రోన్‌ల వల్ల తలెత్తే సవాళ్లను ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలన్నారు.సైబర్ యుద్ధాలు, అంతరిక్షంలోనే ఆయుధాలను మోహరించి శత్రువులపై దాడి చేయడం లాంటి అత్యాధునిక యుద్ధ రీతుల కోసం ప్రత్యేక విధానాలను అభివృద్ధి చేయాలని వైమానిక దళానికి పిలుపునిచ్చారు.

ఏపీకి పెట్టుబడుల వరద

రూ.41 వేల కోట్లు పెట్టుబడి పెట్టేందుకు ఒప్పందం కుదుర్చుకుంది. యునైటెడ్ టెలికం లిమిటెడ్ సైతం రూ.9,053 కోట్ల పెట్టుబడికి ముందుకొచ్చింది. తొలిరోజే ఈ స్థాయిలో పెట్టుబడుల ఒప్పందాలు కుదరడంతో రాష్ట్రంలో పారిశ్రామిక అభివృద్ధి, ఉపాధి అవకాశాలపై ఆసక్తి నెలకొంది. రానున్న రోజుల్లో మరిన్ని సంస్థలు పెట్టుబడులకు ముందుకొస్తాయని సదస్సు వర్గాలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నాయి.
ఇన్వెస్టర్లు కుదుర్చుకున్న ఎంఓయులు, జీఓ ఎక్స్చేంజిల వివరాలు..

1. రష్మీ మెటలర్జికల్ -- రూ.18,500 కోట్లు పెట్టుబడి -- 10,000 ఉద్యోగాలు
2. రెన్యూ ఫోటోవోల్టాయిక్స్ -- రూ.8,500 కోట్లు పెట్టుబడి -- 800 ఉద్యోగాలు
3. రెన్యు ప్రైవేట్ లిమిటెడ్ -- 42 కోట్లు పెట్టుబడి -- 1,500 ఉద్యోగాలు
4. మాగ్నెటెక్ -- 3,000 కోట్లు పెట్టుబడి - 1,000 ఉద్యోగాలు
5. సెలాక్స్ గ్రీన్‌మెట్ -- 1,800 కోట్లు పెట్టుబడి -- 1,000 ఉద్యోగాలు
6. వెల్సపన్ గ్రూప్ -- 2,500 కోట్లు పెట్టుబడి -- 3,500 ఉద్యోగాలు
7. ఎవర్‌వోల్ట్ సోలార్ టెక్నాలజీ -- 2,350 కోట్లు పెట్టుబడి -- 1,200 ఉద్యోగాలు
8. మేఘా ఇంజినీరింగ్ ఁ ఇన్ఫ్రా -- 2,300 కోట్లు పెట్టుబడి -- 1,500 ఉద్యోగాలు
9. -ఎక్విప్‌మెంట్ స్కిడ్స్ -- 1,100 కోట్లు పెట్టుబడి -- 2,500 ఉద్యోగాలు
10. మేఘా ఇంజినీరింగ్ ఁ ఇన్ఫ్రా -- 36,000 కోట్లు పెట్టుబడి - 8940 ఉద్యోగాలు
11. హీరో మోటర్ కార్ప్ -- 1,457 కోట్లు పెట్టుబడి -- 1,000 ఉద్యోగాలు
12. ఫిజైజర్ హెల్త్ కేర్ -- రూ.983 కోట్లు పెట్టుబడి -- 150 ఉద్యోగాలు
13. బ్లూజెట్ హెల్త్ కేర్ -- 500 కోట్లు పెట్టుబడి -- 1,000 ఉద్యోగాలు
14. ట్రైఫోస్ పవర్ -- రూ.500 కోట్లు పెట్టుబడి -- 200 ఉద్యోగాలు
15. రఘు వంశీ ఎయిరోస్పేస్ గ్రూప్ -- 300 కోట్లు పెట్టుబడి -- 300 ఉద్యోగాలు
16. రఘు వంశీ ఎయిరోస్పేస్ గ్రూప్ -- 250 కోట్లు పెట్టుబడి -- 300 ఉద్యోగాలు
17. సిటోటో డిజిటల్ పర్సనాలిటీ -- 250 కోట్లు పెట్టుబడి - 230 ఉద్యోగాలు
18. ప్రీమియర్ ఎనర్జీస్ -- 100 కోట్లు పెట్టుబడి - 75 ఉద్యోగాలు
19. డెల్టాక్స్ -- 42 కోట్లు పెట్టుబడి - 110 ఉద్యోగాలు

తెలంగాణ రైతులకు తెలుగులోనే

సూచనలు కూడా ఇస్తుందని వివరించారు. ఎరువుల వినియోగం, మార్కెట్ ధరలు, ప్రభుత్వ పథకాల వివరాలు కూడా అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు.155261 హెల్ప్ లైన్ ద్వారా వాయిస్ బాట్ సేవలు ఇప్పటికే అందుబాటులో వచ్చాయని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గుర్తు చేశారు. 15 నుంచి 21 రోజుల్లో తెలుగు వెబ్ పోర్టల్, మొబైల్ యాప్ అందుబాటులోకి తీసుకురావాలని లక్ష్యంగా నిర్దేశించుకున్నట్లు చెప్పారు. 45 నుంచి 60 రోజుల్లో వాట్సాప్ చాట్ బాట్ సేవలు ప్రారంభించేందుకు ప్రణాళిక సిద్ధం చేశామని అన్నారు.సాధారణ ఫోన్ వినియోగించే రైతులకు కూడా వాయిస్ కాల్ ద్వారా సేవలు అందిస్తామని మంత్రి తుమ్మల తెలిపారు. నాలుగు దశల్లో భారత్ విస్తార్ సేవల విస్తరణకు కార్యాచరణ రూపొందించామని అన్నారు. తెలంగాణ పంటలు, స్థానిక వాతావరణం, రాష్ట్ర ప్రభుత్వ పథకాల సమాచారం అనుసంధానం చేస్తామని వివరించారు.

హైదరాబాద్ వేదికగా మార్స్ జీసీసీ విస్తరణ..

మంది జెన్‌పాక్ట్ ఉద్యోగులతో కార్యకలాపాలు సాగనున్నాయి. భవిష్యత్తులో ఈ కేంద్రాన్ని మరింత విస్తరించేందుకు సంస్థ ప్రణాళికలు సిద్ధం చేసింది. రాబోయే కాలంలో మరో 70,000 చదరపు అడుగుల స్థలాన్ని జోడించి, ఉద్యోగుల సంఖ్యను దాదాపు 1,000 మంది మార్స్ అసోసియేట్స్ స్థాయికి విస్తరించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.ఈ కేంద్రం ప్రధానంగా అత్యాధునిక సాంకేతిక సేవలపై దృష్టి సారించనుంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ూ×), సాఫ్ట్‌వేర్ అండ్ క్లౌడ్ ఇంజనీరింగ్, ఆటోమేషన్, డేటా అండ్ అనలిటిక్స్ వంటి కీలక టెక్నాలజీ విభాగాల్లో హైదరాబాద్ కేంద్రం నుంచి గ్లోబల్ సేవలు అందనున్నాయి.

మ్యూల్ ఖాతాలతో సైబర్ మోసాలు

- కమీషన్ల ఆశ చూపి బ్యాంకు ఖాతాల సేకరణ.. అమాయకులే నిందితులుగా మారుతున్న వైనం



సైబర్ నేరగాళ్లు కొత్త మార్గాల్లో ప్రజలను మోసం చేస్తున్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లోని నిరుద్యోగులు, రైతులు, చిరు వ్యాపారులను లక్ష్యంగా చేసుకుని వారి బ్యాంకు ఖాతాలను సైబర్ నేరాలకు ఉపయోగించుకుంటున్నారు. కొంత కమీషన్ ఇస్తామంటూ ఖాతాలను అద్దెకు తీసుకుంటున్నారు. ఇలా ఇతరుల ఖాతాల ద్వారా అక్రమంగా డబ్బును బదిలీ చేసే ఖాతాలనే ‘మ్యూల్ అకౌంట్స్’ అంటారు.ఉద్యోగాలు, పార్ట్‌టైమ్ పనులు, సులభంగా డబ్బు సంపాదించే అవకాశాల పేరుతో యువతను ఆకర్షిస్తున్నారు. ఆధార్, పాన్ కార్డులు, బ్యాంకు పాస్‌బుక్‌లు, ఏటీఎం కార్డులు, సిమ్ కార్డులు సేకరించి సైబర్ నేరగాళ్లకు అందిస్తున్నారు. బాధితుల నుంచి దోచుకున్న డబ్బును ఈ ఖాతాల్లో జమ చేసి, వెంటనే ఇతర ఖాతాలకు బదిలీ చేస్తున్నారు. దీంతో అసలు నేరగాళ్లను గుర్తించడం కష్టంగా మారుతోంది. తెలంగాణలోనూ మ్యూల్ ఖాతాల వ్యవహారం విస్తరిస్తోంది. సూర్యాపేట జిల్లాలోని కోదాడ, మునగాల, నేరేడుచర్ల ప్రాంతాల్లో కొందరు యువకులు కమీషన్ల కోసం బ్యాంకు ఖాతాలు అందించినట్లు అధికారులు గుర్తించారు. రాష్ట్రవ్యాప్తంగా సైబర్ సెక్యూరిటీ బ్యూరో నిర్వహించిన ప్రత్యేక తనిఖీల్లో పెద్ద సంఖ్యలో అనుమానాస్పద ఖాతాలు వెలుగుచూశాయి. చిన్న మొత్తంలో కమీషన్ తీసుకున్న వ్యక్తులు చివరకు పోలీసు కేసుల్లో చిక్కుకుంటున్నారు. తమ ఖాతాల్లోకి వచ్చిన డబ్బు సైబర్ మోసాలకు సంబంధించినదని తెలియకపోయినా చట్టపరమైన సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తోంది. బ్యాంకు ఖాతాలు నిలిచిపోవడం, పోలీస్ స్టేషన్లు, కోర్టుల చుట్టూ తిరగడం వంటి ఇబ్బందులు ఎదురవుతున్నాయి .మ్యూల్ ఖాతాల ద్వారా సైబర్ నేరాలకు పాల్పడుతున్న ముఠాలను అరికట్టేందుకు పోలీసులు, బ్యాంకులు సమన్వయంతో పనిచేయాలి. అనుమానాస్పద లావాదేవీలను గుర్తించి వెంటనే చర్యలు తీసుకోవాలి. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు అవగాహన కల్పించాలి. బ్యాంకు ఖాతాలను ఇతరులకు అద్దెకు ఇవ్వడం లేదా వాటి వివరాలు అప్పగించడం చట్టపరమైన చిక్కులకు దారితీస్తుందని హెచ్చరించాలి.ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలి.

నమస్తే హైదరాబాద్
మీ గళం.. మా కలం...!
NAMASTHE HYDERABAD
తెలుగు దిన పత్రిక
RNI No: APTEL/2012/45237

గోఖలే నగర్ డ్రైనేజీ సమస్యలపై వాటర్ వర్క్స్ ఏఈ రవీందర్‌తో కలిసి కాలనీలో పర్యటించిన కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ వల్లపు శ్రీకాంత్ యాదవ్

- సమస్య తీవ్రతను ఉప్పల్ కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌ఛార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లిన శ్రీకాంత్ యాదవ్



రామంతపూర్, నవంబర్ 12 (నమస్తే హైదరాబాద్): రామంతపూర్ డివిజన్ పరిధిలోని గోఖలే నగర్, మహేష్ బ్యాంక్ లేన్‌లో నెలకొన్న డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించేందుకు కాంగ్రెస్ నాయకులు క్షేత్రస్థాయిలో పర్యటించి పరిస్థితిని పరిశీలించారు. కాలనీలో డ్రైనేజీ వ్యవస్థ పూర్తిగా అస్తవ్యస్తంగా మారడంతో మురుగునీటి సమస్య తీవ్రరూపం దాల్చిందని, దీంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కాలనీవాసులు నాయకుల దృష్టికి తీసుకువచ్చారు.

కాలనీవాసుల విజ్ఞప్తి మేరకు కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ వల్లపు శ్రీకాంత్ యాదవ్ వాటర్ వర్క్స్ అసిస్టెంట్ ఇంజనీర్ (ఏఈ) రవీందర్‌తో కలిసి గోఖలే నగర్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా డ్రైనేజీ వ్యవస్థ పరిస్థితిని క్షేత్రస్థాయిలో పరిశీలించి, స్థానికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. మురుగునీటి సమస్య కారణంగా ప్రజలు పడుతున్న అవస్థలను అధికారులకు వివరించి, సమస్య పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.కాలనీలో డ్రైనేజీ సమస్య తీవ్రంగా ఉన్న నేపథ్యంలో ఈ విషయాన్ని ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌ఛార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లినట్లు వల్లపు శ్రీకాంత్ యాదవ్ తెలిపారు. ఆయన చొరవతో సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యకు శాశ్వత పరిష్కారం కల్పించేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరిచేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను కోరారు.ఈ పర్యటనలో కాలనీవాసులు జంగా రెడ్డి, వెంకటేష్, మధుకర్ రావు, శ్రీనివాస్ గౌడ్, గోవర్ధన్ రెడ్డి, వినీత్, విజయేందర్, బాలాజీ, అంజయ్య, చారి, శ్రీనివాస్, సుబ్రహ్మణ్యం, హరిలాల్, లక్ష్మి, రాజేశ్వరి, బాలు, పురుషోత్తం రావుతో పాటు కాంగ్రెస్ నాయకులు బుల్లెట్ అశోక్, శంకర్, సంతు, చింటూ, సాయి తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ మహిళా మోర్చా జిల్లా కార్యదర్శిగా నియమించినందుకు కృతజ్ఞతలు తెలిపిన తాళ్ల మంగ గౌడ్

- తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు
- మహిళా సాధికారత, పార్టీ బలోపేతానికి అంకితభావంతో కృషి చేస్తా




రామంతాపూర్, నవంబర్ 12 (నమస్తే హైదరాబాద్): మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా బీజేపీ మహిళా మోర్చా జిల్లా కార్యదర్శిగా తనకు బాధ్యతలు అప్పగించినందుకు తాళ్ల మంగ గౌడ్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. తనపై నమ్మకం ఉంచి ఈ గొప్ప అవకాశాన్ని కల్పించిన ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే, ప్రజా నాయకుడు ఎన్‌వీఎస్ఎస్ ప్రభాకర్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అదేవిధంగా జిల్లా బీజేపీ అధ్యక్షుడు గిరి వర్ధన్ రెడ్డి, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు ధనలక్ష్మికి కృతజ్ఞతలు తెలిపారు. తనకు అప్పగించిన బాధ్యతలను నిబద్ధతతో, క్రమశిక్షణతో, అంకిత భావంతో నిర్వహిస్తానని ఆమే పేర్కొన్నారు. నాయకులు తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ మహిళా మోర్చా బలోపేతానికి నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. మహిళా సాధికారతే ప్రధాన లక్ష్యంగా పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ, బీజేపీ అభివృద్ధికి తన శక్తి మేరకు కృషి చేస్తానని తాళ్ల మంగ గౌడ్ స్పష్టం చేశారు.

ఉప్పల్ డివిజన్ అభివృద్ధి పనులకు రూ.43 లక్షల నిధులు మంజూరు

- సీనియర్ సిటిజన్స్ భవనానికి రూ.17 లక్షలు, ముదిరాజ్ సంఘం భవనానికి రూ.26 లక్షలు





ఉప్పల్, నవంబర్ 12 (నమస్తే హైదరాబాద్): ఉప్పల్ నియోజకవర్గంలోని కాలనీల సమగ్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతోందని ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డి తెలిపారు. ఉప్పల్ డివిజన్ పరిధిలో వివిధ అభివృద్ధి పనుల కోసం మొత్తం రూ.43 లక్షల నిధులను మంజూరు చేయించినట్లు వెల్లడించారు.ఇందులో ఉప్పల్ సీనియర్ సిటిజన్స్ భవనంలో మిగిలిపోయిన అదనపు పనులను పూర్తి చేసేందుకు రూ.17 లక్షలు, ఉప్పల్ ముదిరాజ్ సంఘం భవనంలో ఫ్లోరింగ్, లిఫ్ట్ పనుల నిర్వహణ కోసం రూ.26 లక్షలు కేటాయించారు. ఈ నిధులతో ఆయా భవనాల్లో అవసరమైన అభివృద్ధి పనులు పూర్తికానున్నాయి.ప్రతి కాలనీ అభివృద్ధి చెందాలని, ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందాలనే లక్ష్యంతో ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేస్తున్నట్లు కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమానికి సమాన ప్రాధాన్యతనిస్తూ ముందుకు సాగుతోందని తెలిపారు. ఉప్పల్ నియోజకవర్గాన్ని ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో ఉప్పల్ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు ఈగ అంజయ్య ముదిరాజ్‌తో పాటు మహంకాళి కృష్ణ ముదిరాజ్, ఈగ ఈశ్వరయ్య ముదిరాజ్, ఈగ లక్ష్మణ్ ముదిరాజ్, పిట్టల సాయిలు ముదిరాజ్, రాపాక నర్సింగ్ ముదిరాజ్, కంచెమీది రవీందర్ ముదిరాజ్, గంగాదేవి కరుణాకర్ ముదిరాజ్, ఈగ బాబు ముదిరాజ్, కంచెమీది శీను ముదిరాజ్, మహంకాళి రాజు ముదిరాజ్, తలారి జహంగీర్ ముదిరాజ్, తలారి వినయ్ ముదిరాజ్, రంగుల శేఖర్ ముదిరాజ్, తలారి నవీన్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.అలాగే ఉప్పల్ సీనియర్ సిటిజన్స్ తరపున వెంకటయ్య గౌడ్, మేకల రామ్ రెడ్డి, శామీర్‌పేట యాదిరెడ్డి, సల్లా మల్లారెడ్డి, లింగారెడ్డి, మనోహర్, పాపిరెడ్డి, ఎం. కృష్ణయ్య, ఎస్. నరసింహారెడ్డి, కే. ఎల్లయ్య, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైద్య విద్యార్థినికి బెస్ట్ రన్నర్స్ ఫౌండేషన్ ఆర్థిక సాయం



కాజీపేట (నమస్తే హైదరాబాద్): కాజీపేటకు చెందిన బుర్ర శ్రీనివాస్ కుమార్తె బుర్ర హన్సిక ఎఫ్ సి ఐ ఎం ఎస్ వైద్య కళాశాలలో ఎంబీబీ ఎస్ మొదటి సంవత్సరానికి అర్హత సాధించినది. ఆర్థిక ఇబ్బందులలో ఉన్న వారి కుటుంబం ,తన కుమార్తె చదువు పూర్తి చేయడానికి కేఏఎన్ఏ వారిని రాష్ట్ర కేజీ కేఎస్ అధ్యక్షులు శ్రీ రమణ సోషల్ మీడియా కన్వీనర్ రాజేష్ ద్వారా అభ్యర్థించగా, వెంటనే నాతి శ్రీనివాస్ యు ఎస్ ఏ గారు స్పందించి హన్సిక విద్యకు ఆటంకం కలగకుండా బెస్ట్ రన్నర్స్ ఫౌండేషన్ తరపున 70,000 ఆర్థిక సహాయాన్ని రాష్ట్ర కేజీ కేఎస్ అధ్యక్షులు శ్రీ రమణ మరియు స్థానిక ఎన్ ఎల్ ఎన్ సభ్యులు నాతి గణేష్ ద్వారా విద్యార్థినికి అందజేశారు. చెక్కు అందజే యడంతో పాటు, భవిష్యత్తులో ఉన్నత లక్ష్యాలను సాధించేలా విద్యార్థికి మార్గదర్శకశీ చేశారు .పేదరికం కారణంగా ఏ విద్యార్థీ ఉన్నత విద్యకు దూరం కాకూడదనే లక్ష్యంతో ఫౌండేషన్లు చేస్తున్న సేవలు అభినందనీయమని రాష్ట్ర కేజీ కేఎస్ అధ్యక్షులు రమణ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కేజీ కేస్ రాష్ట్ర, జిల్లా నాయకులు వెంకటేశ్వర్లు రామస్వామి సుధాకర్ సాంబయ్య రంజిత్ నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

బాలాజీ నగర్ కాలనీ సమస్యలపై క్షేత్రస్థాయిలో పర్యటించిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు మహమ్మద్ రఫీక్

- వాటర్ వర్క్స్ అధికారులతో కలిసి సమస్యల పరిశీలన
- సమస్యలను ఉప్పల్ కాంగ్రెస్ ఇన్‌ఛార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి శాశ్వత పరిష్కారానికి కృషి చేస్తామని హామీ



రామంతపూర్, నవంబర్ 12 (నమస్తే హైదరాబాద్): రామంతపూర్ డివిజన్ పరిధిలోని బాలాజీ నగర్ కాలనీలో స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు మహమ్మద్ రఫీక్ క్షేత్రస్థాయిలో పర్యటించారు. కాలనీవాసుల విజ్ఞప్తి మేరకు గురువారం వాటర్ వర్క్స్ అధికారులతో కలిసి ఆయన కాలనీలో పర్యటించి స్థానిక సమస్యలను పరిశీలించారు.ఈ సందర్భంగా కాలనీవాసులతో మాట్లాడి వారు ఎదుర్కొంటున్న ఇబ్బందులను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ప్రజలు వివరించిన సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలని కోరారు.కాలనీవాసులు ఎదుర్కొంటున్న సమస్యలను ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి శాశ్వత పరిష్కారం చూపేందుకు కృషి చేస్తామని మహమ్మద్ రఫీక్ హామీ ఇచ్చారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో బాలాజీ నగర్ కాలనీకి చెందిన శివశంకర్, మహమ్మద్ అలీమ్, గంగపుత్ర భాస్కర్, నార్ల అశోక్, రాజ్ కుమార్, ఎం.డి. షఫీల్, చోటు భాయ్ తదితరులు పాల్గొన్నారు.

సాయినగర్ కాలనీలో భూగర్భ డ్రైనేజీ పనుల పరిశీలన

- రూ.9 లక్షల వ్యయంతో చేపడుతున్న పనులను పర్యవేక్షించిన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్



నాచారం, నవంబర్ 12 (నమస్తే హైదరాబాద్): ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని సాయినగర్ కాలనీలో రూ.9 లక్షల వ్యయంతో చేపడుతున్న భూగర్భ డ్రైనేజీ నిర్మాణ పనులను బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్ గురువారం క్షేత్రస్థాయిలో పర్యవేక్షించారు. ఈ సందర్భంగా నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించి, పనులు వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. కాలనీ అధ్యక్షులు రావూఫ్ డ్రైనేజీ నిర్మాణ పనులు పూర్తిచేయడానికి అదనంగా మరో 20 పైపులు అవసరమని సాయిజెన్ శేఖర్ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై ఆయన వెంటనే స్పందించి జలమండలి మేనేజర్ రోహిత్‌తో ఫోన్‌లో మాట్లాడారు. డ్రైనేజీ పనుల పూర్తికి అవసరమైన అదనపు 20 పైపులను వెంటనే సమకూర్చాలని కోరారు. కాలనీలో భూగర్భ డ్రైనేజీ నిర్మాణ పనులు ఎలాంటి ఆటంకాలు లేకుండా పూర్తిస్థాయిలో పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు.కాలనీవాసులకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా అభివృద్ధి పనులపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నట్లు తెలిపారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు రావూఫ్, కాలనీవాసులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

రామంతాపూర్ పెద్ద చెరువు నిర్వాసితులకు డబుల్ బెడ్‌రూం ఇళ్ల పట్టాల పంపిణీ

- సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా 34 మంది నిరుపేదలకు పట్టాల అందజేత
- మందుముల పరమేశ్వర్ రెడ్డి ప్రత్యేక చొరవతో సొంతింటి కల సాకారం



రామంతపూర్, నవంబర్ 12 (నమస్తే హైదరాబాద్): రామంతాపూర్ పెద్ద చెరువు పరిధిలో దశాబ్దాలుగా గుడిసెలు వేసుకొని నివసిస్తున్న నిరుపేద కుటుంబాల సొంతింటి కల నెరవేరింది. చెరువుల పునరుద్ధరణ, ఆక్రమణల తొలగింపు కార్యక్రమాల్లో భాగంగా ఇళ్లు కోల్పోయిన బాధితులకు పునరావాసం కల్పించాలనే ప్రజా ప్రభుత్వ నిర్ణయం మేరకు మొత్తం 34 మంది లబ్ధిదారులకు మల్లాపూర్‌లో డబుల్ బెడ్‌రూం ఇళ్లను కేటాయించారు. బుధవారం మాదాపూర్‌లోని తమ్మిడికుంట చెరువు ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలను అందజేశారు.

హైడ్రా ఆధ్వర్యంలో చెరువుల పరిరక్షణ, ఆక్రమణల తొలగింపు చేపడుతున్న ప్రభుత్వం, ఆ ప్రక్రియలో నివాసాలు కోల్పోయిన నిరుపేద కుటుంబాలకు ప్రత్యామ్నాయ వసతి కల్పించేందుకు చర్యలు తీసుకుంటోంది. ఇందులో భాగంగా రామంతాపూర్ పెద్ద చెరువు పరిధిలోని 34 కుటుంబాలకు డబుల్ బెడ్‌రూం ఇళ్ల పట్టాలు అందించడం పట్ల లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ.. దశాబ్దాలుగా గుడిసెల్లో నివసిస్తున్న తమ సమస్యలను గత ప్రభుత్వం పట్టించుకోలేదని, ప్రజా ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు తమకు ఇళ్ల పట్టాలు అందించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. తమ సొంతింటి కలను నిజం చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, తమ సమస్యలను పలుమార్లు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి ఇళ్ల కేటాయింపు జరిగేలా ప్రత్యేక చొరవ చూపిన ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.అదేవిధంగా, తమ గుడిసెలను పలుమార్లు సందర్శించి అండగా నిలిచిన హబ్సీగూడ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు కంది శ్రవణ్ కుమార్ రెడ్డి కృషిని వారు కొనియాడారు. నిరుపేదలకు విలువైన డబుల్ బెడ్‌రూం ఇళ్లు అందడం తమ జీవితాల్లో కొత్త వెలుగులు నింపిందని, తమకు అండగా నిలిచిన కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎల్లప్పుడూ మద్దతుగా ఉంటామని పేర్కొన్నారు.

ఈ సందర్భంగా లబ్ధిదారులను కలుసుకున్న హబ్సీగూడ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు కంది శ్రవణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. హబ్సీగూడ డివిజన్ పరిధిలోని రామంతాపూర్ పెద్ద చెరువు వద్ద దశాబ్దాలుగా గుడిసెల్లో నివసిస్తున్న నిరుపేదలకు ఇళ్ల పట్టాలు అందడం ఎంతో సంతోషకరమన్నారు. పేదల సొంతింటి కలను సాకారం చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఉప్పల్ కాంగ్రెస్ ఇన్‌చార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డికి, హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఇళ్ల పట్టాల పంపిణీ సందర్భంగా హబ్సీగూడ కాంగ్రెస్ సీనియర్ నాయకులు కిషన్ నాయక్, గుండు రాజన్న, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వాసు నాయక్, సుమన్ నాయక్, శివ తదితరులు పాల్గొన్నారు.

వాటర్ ఫిల్టర్ ప్లాంట్ ని ప్రారంభించిన మాజీ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్



బీరప్ప గడ్డ, నవంబర్ 12 (నమస్తే హైదరాబాద్): బీరప్ప గడ్డ డివిజన్లోని బ్యాంక్ కాలనీలో ఏర్పాటు చేసిన జీవన్ స్ప్రింగ్స్ వాటర్ ఫిల్టర్ ని జిహెచ్ఎంసి మాజీ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ ముఖ్య అతిథులుగా విచ్చేసి లాంచనంగా ప్రారంభించారు.

బ్యాంక్ కాలనీ అధ్యక్షులు ఎండీ గఫూర్ కుమారుడు ఎండీ మన్నన్ ఏర్పాటు చేసుకున్న వాటర్ ఫిల్టర్ ని అనంతరం జిహెచ్ఎంసి మాజీ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ మాట్లాడుతూ మాట్లాడుతూ యువత ప్రభుత్వ ఉద్యోగులపై ఆధారపడకుండా స్వయం ఉపాధి ఏర్పాటు చేసుకోవడం నిజంగా కూడా చాలా సంతోషదాయకమని మన్నన్ నీ అభినందిస్తూ ఏర్పాటు చేసుకున్న వాటర్ ఫిల్టర్ ఉపాధి ద్వారా మంచి పేరు తెచ్చుకొని భవిష్యత్తులో అంచలంచలుగా ఎదగాలని అన్నారు.కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు ముద్దం శ్రీనివాస్ యాదవ్, రోహిత్ బెస్త, శ్యామ్, ఆజాద్, బాలు బ్యాంక్ కాలనీ శేఖర్, రమేష్, కాలనీ సభ్యులు మొదలగువారు పాల్గొన్నారు.

నమస్తే హైదరాబాద్
మీ గళం.. మా కలం...!
NAMASTHE HYDERABAD
తెలుగు దిన పత్రిక
RNI No: APTEL/2012/45237

శ్రీనగర్ కాలనీలో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి కసరత్తు

- ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు బిఆర్ఎస్ నాయకులు మేడల మల్లికార్జున గౌడ్ అధికారులతో పరిశీలన అంచనాల తయారీ



నాచారం, నవంబర్ 12 (నమస్తే హైదరాబాద్):నాచారం డివిజన్ పరిధిలోని శ్రీనగర్ కాలనీలో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి చర్యలు ప్రారంభమయ్యాయి. ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు బీఆర్ఎస్ నాయకుడు మేడల మల్లికార్జున గౌడ్ గురువారం కాలనీలోని ప్రతిపాదిత స్థలాన్ని సందర్శించి పరిశీలించారు.ఇదే అంశాన్ని ఇటీవల నిర్వహించిన మున్సిపల్ సమీక్ష సమావేశంలో మల్లికార్జున గౌడ్ అధికారుల దృష్టికి తీసుకెళ్లి, శ్రీనగర్ కాలనీ ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని కమ్యూనిటీ హాల్ నిర్మాణం చేపట్టాలని కోరారు. ఈ నేపథ్యంలో సుమారు 80 నుంచి 100 గజాల స్థలంలో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి అవసరమైన అంచనాలను సిద్ధం చేయాలని అధికారులను కోరగా, వారు స్థలాన్ని పరిశీలించి ఎస్టిమేషన్ తయారీ ప్రక్రియ చేపట్టారు.కమ్యూనిటీ హాల్ నిర్మాణం పూర్తయితే కాలనీ ప్రజలకు సమావేశాలు, శుభకార్యాలు, ఇతర సామాజిక కార్యక్రమాలు నిర్వహించుకునేందుకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు తోట రమేష్, నర్సింగరావు, వెంకటేష్, బాలకృష్ణ, అనిల్, పూర్ణచందర్, అశోక్, అమర్‌నాథ్, నవీన్, బీఆర్ఎస్ నాయకులు గుండు రానేష్, దేవులపల్లి యాదగిరి, హరిప్రసాద్, గొల్లూరి ప్రభాకర్, గజ్వేల్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఉప్పల్ నియోజకవర్గ తాగునీరు, మురుగునీటి సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవ

- జలమండలి కార్యనిర్వాహక సంచాలకురాలు పంకజకు వినతిపత్రం అందజేసిన కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌ఛార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డి



ఉప్పల్, నవంబర్ 12 (నమస్తే హైదరాబాద్):ఉప్పల్ నియోజకవర్గ పరిధిలో ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీరు, భూగర్భ మురుగునీటి పారుదల సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకున్నారు. ఈ మేరకు బుధవారం హైదరాబాద్ మహానగర నీటి సరఫరా, మురుగునీటి పారుదల మండలి (జలమండలి) కార్యనిర్వాహక సంచాలకురాలు పంకజను కలిసి వివిధ కాలనీల సమస్యలను వివరిస్తూ వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో భూగర్భ మురుగునీటి పైపులైన్ల నిర్మాణం, కలుషిత నీటి సమస్య పరిష్కారం, నూతన తాగునీటి పైపులైన్ల ఏర్పాటు తదితర అంశాలను ఆమె దృష్టికి తీసుకెళ్లారు.రామంతాపూర్ డివిజన్లోని శ్రీనగర్ కాలనీ, పాత రామంతాపూర్, హోమియోపతి ఆసుపత్రి ప్రాంతం, గోఖలే నగర్, రాజేంద్ర నగర్, బాలాజీ నగర్, ఆనంద్ నగర్ కాలనీలలో భూగర్భ మురుగునీటి పైపులైన్లు ఏర్పాటు చేయాలని,ఉప్పల్ డివిజన్ స్వరూప్ నగర్, న్యూ భారత్ నగర్, శాంతి నగర్, వినాయక్ నగర్, సాయిబాబా కాలనీ, వెంకటేశ్వర కాలనీ, హనుమసాయి నగర్, శ్రీరమణపురం ప్రాంతాల్లో నూతన భూగర్భ మురుగునీటి పైపులైన్లు నిర్మించాలని,వెంకట్ రెడ్డి నగర్ డివిజన్ రామ్ రెడ్డి నగర్‌లో నెలకొన్న నీటి కాలుష్య సమస్యను తక్షణమే పరిష్కరించడంతో పాటు, కొత్త భూగర్భ మురుగునీటి పైపులైన్లు ఏర్పాటు చేయాలని,రామంతాపూర్ బాగాయత్ నూతన భూగర్భ మురుగునీటి వ్యవస్థ నిర్మాణానికి సంబంధించిన టెండర్ల ప్రక్రియను పూర్తి చేసి, పనులను త్వరితగతిన ప్రారంభించాలని,రామంతాపూర్ చర్చి కాలనీ కొత్త తాగునీటి పైపులైను ఏర్పాటు చేయడంతో పాటు, ప్రతి ఇంటికీ తాగునీటి కనెక్షన్లు కల్పించే పనులను వెంటనే పూర్తి చేయాలని పరమేశ్వర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఉప్పల్ నియోజకవర్గంలోని అనేక కాలనీల్లో తాగునీరు, మురుగునీటి సమస్యలు తీవ్రంగా ఉన్నాయని తెలిపారు. నీటి కొరతతో పాటు కలుషిత నీటి సరఫరా కారణంగా ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. అధికారులు ప్రజా సమస్యలపై తక్షణమే స్పందించి యుద్ధప్రాతిపదికన పనులు చేపట్టాలని, ఇప్పటికే టెండర్ల ప్రక్రియ పూర్తయిన ప్రాంతాల్లో నిర్మాణ పనులను వేగవంతం చేయాలని కోరారు. ప్రజా సమస్యల పరిష్కారమే తమ ప్రథమ కర్తవ్యమని, నియోజకవర్గ ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు నిరంతరం కృషి చేస్తామని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో రామంతాపూర్ డివిజన్ అధ్యక్షుడు పెద్దిరాజు సందీప్ కుమార్, ఉప్పల్ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఆకారపు అరుణ్, వెంకట్ రెడ్డి నగర్ డివిజన్ అధ్యక్షుడు నామ్ రాజిరెడ్డి, శ్రీకాంత్ యాదవ్, బాలయ్య బాబు, సల్ల ప్రభాకర్, రాఘవేంద్ర, నవీన్, పాండు తదితరులు పాల్గొన్నారు.

విద్యాశాఖకు బదిలీ చేసిన స్థలంపై కృషి చేసిన ఎమ్మెల్యేకు అభినందనలు తెలిపిన సతీష్ ఆరోరా



నమస్తే హైదరాబాద్, నవంబర్ 12(కూకట్ పల్లి): కూకట్‌పల్లి నియోజకవర్గం కేపీహెచ్‌బీ హౌసింగ్ బోర్డు పరిధిలోని రమ్యా గ్రౌండ్స్ వద్ద ప్రభుత్వ పాఠశాల నిర్మాణానికి 2.39 ఎకరాలు ఇటీవల మెదక్ జిల్లా కలెక్టర్ మనో చౌదరి ఈ స్థలాన్ని విద్యాశాఖకు బదిలీ చేయడం సంతోషకరమని ఈ ప్రభుత్వ నిర్ణయం కోసం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కృషి ఎనలేనిదని కూకట్ పల్లి నియోజకవర్గం బి ఆర్ యస్ పార్టీ కో ఆర్డినేటర్ రెడ్డి సతీష్ అరోరా అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కె పి హెచ్ బి కాలనీ 40 ఏండ్ల చిర కాల కోరిక మేరకు దాదాపు నాలుగు సంవత్సరాల క్రితమే ఈ ప్రాంతంలో ప్రభుత్వ పాఠశాల నిర్మాణానికి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పునాదులు వేసి పనులు ప్రారంభించారని తెలిపారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత హౌసింగ్ బోర్డు స్థలాల పేరుతో ఈ భూమిని విక్రయించేందుకు బోర్డులు ఏర్పాటు చేసి వేలం వేసే ప్రయత్నం చేసిందని, ఈ స్థలాన్ని విక్రయించకుండా కాపాడేందుకు ఎమ్మెల్యే ఎన్నో పోరాటాలు చేశారని ప్రభుత్వానికి, జిల్లా కలెక్టర్‌కు పలు మార్లు వినతిపత్రాలు అందజేశారని గుర్తుచేశారు. ఈ పోరాటంలో విజయం సాధించిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుకి ప్రజలు, మీడియా మిత్రులు అందించిన సహకారం ఎంతో కీలకమని, అందరి సమిష్టి కృషి వల్లే నేడు ఈ స్థలం విద్యాశాఖకు బదిలీ అయిందని తెలిపారు. ముఖ్యంగా మీడియా మిత్రులు తమ ప్రసార మాధ్యమాల ద్వారా ఈ సమస్యను ప్రజల ముందుకు తీసుకెళ్లి, ప్రజా ఉద్యమానికి మద్దతుగా నిలిచారని వారికి కూడా ప్రత్యేక కృతజ్ఞతలు అని ఆయన తెలిపారు. ఎట్టకేలకు స్థలం విద్యాశాఖకు బదిలీ కావడంతో ప్రభుత్వ పాఠశాల నిర్మాణానికి మార్గం సుగమమైందని, త్వరలోనే పాఠశాల నిర్మాణం చేపట్టి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు. అదేవిధంగా కూకట్‌పల్లి, మూసాపేట ప్రాంతాల్లో మిగిలి ఉన్న ప్రభుత్వ భూములను కూడా విక్రయించకుండా ప్రజా అవసరాలకు వినియోగించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ప్రజలకు ఉపయోగపడే విలువైన భూములను విక్రయిస్తే భవిష్యత్తు తరాలకు తీవ్ర నష్టం జరుగుతుందని, వారి అవసరాలకు స్థలాలు లేకుండా పోయి భవిష్యత్తు అంధకార మవుతు ందని ఆవేదన వ్యక్తం చేశారు. అంతే కాకుండా ఈ విజయం కోసం సహకరించిన కేపీహెచ్‌బీ ప్రజలకు, స్థానిక నాయకులకు, మీడియా మిత్రులకు, స్థలాన్ని విద్యాశాఖకు బదిలీ చేసిన జిల్లా కలెక్టర్ మనో చౌదరికి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుకి మరోసారి ప్రత్యేక కృతజ్ఞతలు ఆయన తెలియజేశారు.

పోలీసుల చొరవతో ప్రభుత్వ పాఠశాలకు కొత్త కళ

- 'మన పోలీస్-మన ఊరు' కార్యక్రమంతో హబ్సీపూర్ పాఠశాల సుందరీకరణ
- విద్యార్థులకు భోజన ప్లేట్లు, రీసైకిల్డ్ పెన్సిళ్ల పంపిణీ.. డయల్ 112పై అవగాహన..



దుబ్బాక, / సయ్యద్ జహీర్ / నవంబర్ 12 (నమస్తే హైదరాబాద్):ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి, విద్యార్థుల సంక్షేమానికి పోలీసు శాఖ తన వంతు సామాజిక బాధ్యతను చాటుకుంది. 'మన పోలీస్-మన ఊరు' కార్యక్రమంలో భాగంగా దుబ్బాక పోలీసులు హబ్సీపూర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆవరణను సుందరంగా తీర్చిదిద్ది విద్యార్థులకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించారు. ఇటీవల దుబ్బాక పర్యటనకు వచ్చిన పోలీస్ కమిషనర్ సాధన రష్మీ పెరుమాళ్ పాఠశాలను సందర్శించిన సమయంలో అక్కడి పరిసరాలను పరిశీలించారు. విద్యార్థులకు ఆహ్లాదకరమైన, ఆహ్వానించే వాతావరణం కల్పించాల్సిన అవసరాన్ని గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులను ఆదేశించారు. సీపీ ఆదేశాల మేరకు దుబ్బాక పోలీసులు ప్రత్యేక చొరవ చూపారు. పాఠశాల ప్రవేశ ద్వారంలోని సూచిక బోర్డుతో పాటు ప్రహరీ గోడలకు కొత్త రంగులు వేయించి పాఠశాల రూపురేఖలను మార్చారు. దీంతో పాఠశాల ఆవరణ కొత్త అందాలను సంతరించుకుని ఆకర్షణీయంగా మారింది. ఈ సందర్భంగా గురువారం పాఠశాలను సందర్శించిన సీపీ సాధన రష్మీ పెరుమాళ్ విద్యార్థులకు భోజన ప్లేట్లు, పునర్వినియోగ ప్లాస్టిక్‌తో తయారుచేసిన పెన్సిళ్లను పంపిణీ చేశారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని విద్యార్థులకు సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో తక్షణ పోలీసు సహాయం పొందేందుకు ఉపయోగపడే డయల్ 112 సేవలపై అవగాహన కల్పించారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ప్రజల భద్రతతో పాటు సమాజాభివృద్ధి, విద్యార్థుల సంక్షేమం కోసం పోలీసులు చేపడుతున్న ఇలాంటి సేవా కార్యక్రమాలు అభినందనీయమని పాఠశాల ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేస్తూ పోలీసు అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దుబ్బాక సీఐ రాజేష్, ఎస్సై కీర్తి రాజు, మిరుదొడ్డి ఎస్సై సతీష్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

పశువులకు ఉచిత వైద్య సేవ శిబిరం





- పాల్గొన్న స్థానిక కౌన్సిలర్ కుమ్మరి కృష్ణ

పఠాన్ చెరు/నమస్తే హైదరాబాద్ నవంబర్ 12:- గడ్డపోతారం మున్సిపల్ పరిధిలోని లక్ష్మీపతి గూడెం 17వ వార్డు కౌన్సిలర్ కుమ్మరి కృష్ణ ఆధ్వర్యంలో శ్రీ సత్య సాయి బాబా ట్రస్ట్ సహకారంతో పశువులకు ఉచిత వైద్య సేవ శిబిరం ఏర్పాటు చేశారు. గొర్రెలు గేదలు పశువులకు నట్టల నివారణకు మందులు పంపిణీ చేసి సుడి గేదలను పరీక్షించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. పశువులకు సంబంధిత వ్యాధుల పరీక్షించి నిర్మూలనకు సత్యసాయి బాబా ట్రస్ట్ బృందం ఈ వైద్య శిబిరం ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందని కౌన్సిలర్ వారికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో శ్రీ సత్య సాయి బాబా ట్రస్ట్ పశువు వైద్యుల బృందం గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

108 ఏళ్ల ప్రజా విశ్వాసం.. ఆర్థిక ప్రగతికి యూనియన్ బ్యాంక్ బాసట..

- ఘనంగా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు
- సైబర్ మోసాలపై అప్రమత్తతే శ్రీరామరక్ష.. డీఎస్పీ పాల రాజు..
- క్రమశిక్షణ, పట్టుదలతోనే ఉన్నత శిఖరాలు.. మోటివేషనల్ స్పీకర్ ప్రదీప్..



సిద్దిపేట జిల్లా ప్రతినిధి, / సయ్యద్ జహీర్ / నవంబర్ 12 (నమస్తే హైదరాబాద్):ప్రజల నమ్మకమే పునాదిగా.. సేవల విస్తరణే లక్ష్యంగా.. దేశ ఆర్థిక ప్రగతిలో భాగస్వామిగా 108 ఏళ్ల సుదీర్ఘ ప్రస్థానాన్ని కొనసాగిస్తున్న యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మరో మైలురాయిని ఘనంగా జరుపుకుంది. బ్యాంకింగ్ సేవలతో ప్రజల జీవితాల్లో ఆర్థిక భరోసా నింపుతూ, గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణాల వరకు సేవలను విస్తరిస్తున్న యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 108వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు సిద్దిపేటలో అంగరంగ వైభవంగా జరిగాయి. సిద్దిపేట పట్టణంలోని పోలీస్ కన్వెన్షన్ హాల్‌లో నిర్వహించిన ఈ వేడుకలు ఆనందోత్సాహాల మధ్య కొనసాగాయి. బ్యాంకు సాధించిన విజయాలు, ప్రజలకు అందిస్తున్న సేవలు, భవిష్యత్తు లక్ష్యాలను స్మరించుకుంటూ నిర్వహించిన ఈ కార్యక్రమం ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు, ఖాతాదారుల్లో నూతన ఉత్సాహాన్ని నింపింది. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా సిద్దిపేట సైబర్ క్రైమ్ డీఎస్పీ పాల రాజు, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి జయదేవ్ ఆర్య, జిల్లా పంచాయతీ అధికారి రవీందర్, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి సి. రమేష్, ప్రముఖ నటుడు, ప్రేరణాత్మక వక్త ప్రదీప్ హాజరై కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.

● ఆర్థిక అక్షరాస్యతతోనే అభివృద్ధికి బాటలు

ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ దేశ ఆర్థిక వ్యవస్థ బలోపేతంలో బ్యాంకింగ్ రంగం అత్యంత కీలకమని పేర్కొన్నారు. ప్రజలకు పొదుపు అలవాటును పెంపొందించడంతో పాటు, రైతులు, చిరు వ్యాపారులు, మధ్యతరగతి కుటుంబాలు, గ్రామీణ ప్రజలకు ఆర్థిక సేవలను చేరువ చేయడంలో బ్యాంకులు అందిస్తున్న సేవలు అభినందనీ యమన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా డిజిటల్ బ్యాంకింగ్ సేవలను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం ద్వారా ఆర్థిక లావాదేవీలను మరింత సులభతరం చేస్తున్నాయని కొనియాడారు.

● సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడొద్దు.. డీఎస్పీ పాల రాజు

ప్రస్తుత సాంకేతిక యుగంలో బ్యాంకింగ్ సేవలు ఎంత సులభతరమయ్యాయో, అదే స్థాయిలో సైబర్ నేరాల ముప్పు కూడా పెరుగుతోందని సైబర్ క్రైమ్ డీఎస్పీ పాల రాజు హెచ్చరించారు. ఆన్‌లైన్ మోసాలు, నకిలీ లింకులు, డిజిటల్ బ్యాంకింగ్ మోసాల పట్ల ప్రజలు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గుర్తుతెలియని లింకులను క్లిక్ చేయకూడదని, ఓటీపీ, ఏటీఎం పిన్, బ్యాంకు ఖాతా వివరాలను ఎవరికీ వెల్లడించకూడదని స్పష్టం చేశారు. బ్యాంకు అధికారులమంటూ ఫోన్ చేసే అపరిచిత వ్యక్తుల మాటలు నమ్మి వ్యక్తిగత వివరాలు ఇవ్వవద్దని సూచించారు. అనుకోకుండా సైబర్ మోసానికి గురైతే వెంటనే 1930 హెల్ప్‌లైన్‌కు ఫిర్యాదు చేయాలని తెలిపారు.

● ప్రేరణతో నిండిన ప్రసంగం.. ఉద్యోగుల్లో నూతనోత్సాహం..

ప్రముఖ నటుడు, మోటివేషనల్ స్పీకర్ ప్రదీప్ తనదైన శైలిలో చేసిన ప్రేరణాత్మక ప్రసంగం సభికులను విశేషంగా ఆకట్టుకుంది. జీవితంలో విజయం సాధించాలంటే కేవలం కలలు కనడం సరిపోదని, వాటిని నిజం చేసుకునే దిశగా నిరంతర కృషి, క్రమశిక్షణ, అంకితభావం, పట్టుదల అవసరమని వివరించారు. ఎదురయ్యే సవాళ్లను అవకాశాలుగా మలుచుకుంటూ ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఆయన మాటలు బ్యాంకు ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యుల్లో ఉత్సాహాన్ని నింపాయి.

● ప్రజల విశ్వాసమే బలం.. మెరుగైన సేవలే లక్ష్యం..

108 ఏళ్ల చరిత్ర కలిగిన యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రస్థానం కేవలం ఒక బ్యాంకు విజయగాథ మాత్రమే కాదని, ప్రజల ఆర్థిక అవసరాలకు అండగా నిలుస్తూ విశ్వాసాన్ని సంపాదించిన సేవా ప్రయాణమని ఈ సందర్భంగా పలువురు పేర్కొన్నారు. భవిష్యత్తులోనూ వినియోగదారులకు మరింత వేగవంతమైన, పారదర్శకమైన, నాణ్యమైన బ్యాంకింగ్ సేవలు అందించేందుకు ప్రతి ఒక్కరూ సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ వేడుకల్లో బ్యాంకు అధికారులు, వివిధ బ్యాంకుల ప్రతినిధులు, జిల్లా స్థాయి అధికారులు, ఖాతాదారులు, ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు. 108 ఏళ్ల ఘనమైన ప్రస్థానాన్ని స్ఫూర్తిగా తీసుకుని, ప్రజల నమ్మకాన్ని మరింత బలోపేతం చేస్తూ సేవా దృక్పథంతో ముందుకు సాగాలనే సందేశంతో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు ఉత్సాహంగా ముగిశాయి.

మియాపూర్ ఫ్లైఓవర్ బాధితులకు న్యాయం చేస్తాం: ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ



నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి న్యూస్ : హఫీజ్‌పేట్ డివిజన్ పరిధిలోని ఇంద్రారెడ్డి ఆల్విన్ కాలనీ వాసులు మియాపూర్ శ రోడ్డు ఫ్లైఓవర్, అండర్‌పాస్ నిర్మాణం కాణంగా ఇళ్లు, స్థలాలు కోల్పోతున్న బాధితులకు న్యాయం చేయాలని కోరుతూ ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీని మర్యాద పూర్వకంగా కలిసి వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా కాలనీ వాసులు తమకు న్యాయమైన పరిహారం అందించి, ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.దీనిపై ఎమ్మెల్యే గాంధీ స్పందిస్తూ.. బాధితులందరికీ అండగా ఉంటామని, ఎవరూ అధైర్యపడవద్దని భరోసా ఇచ్చారు. ప్రభుత్వ దృష్టికి సమస్యను తీసుకెళ్లి, అందరికీ ఆమోదయోగ్యమైన నష్టపరిహారం, అర్హులైన వారికి ఇ= అందేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ప్రజల ట్రాఫిక్ ఇబ్బందులను తగ్గించి, సమయం, ఇంధనం ఆదా చేయడంతో పాటు సుఖవంతమైన ప్రయాణం కల్పించడమే ఫ్లైఓవర్ నిర్మాణం ప్రధాన ఉద్దేశమని, అభివృద్ధి పనులకు ప్రజలందరూ సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఇంద్రారెడ్డి ఆల్విన్ కాలనీ వాసులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

నమస్తే హైదరాబాద్
మీ గళం.. మా కలం...!
NAMASTHE HYDERABAD
తెలుగు దిన పత్రిక
RNI No: APTEL/2012/45237

నేరాల నియంత్రణకు సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలి

- సిబ్బంది ఆరోగ్యం, విధి నిర్వహణకు సమాన ప్రాధాన్యత ఇవ్వాలి
- ఐజీ చంద్రశేఖర్ రెడ్డి
- పోలీస్ స్టేషన్ పనితీరుపై ఐజీ చంద్రశేఖర్ రెడ్డి క్షేత్రస్థాయి సమీక్ష



సిద్దిపేట జిల్లా ప్రతినిధి, / సయ్యద్ జహీర్ / నవంబర్ 12 (నమస్తే హైదరాబాద్):పోలీసు వ్యవస్థలో సమర్థవంతమైన పనితీరు, నేరాల నియంత్రణ, ప్రజలకు మెరుగైన సేవలు అందిం చడమే లక్ష్యంగా పోలీసు ఉన్నతాధికారులు క్షేత్రస్థాయి తనిఖీలకు ప్రాధాన్యత ఇస్తున్నారు. ఇందులో భాగంగా మల్టీ జోన్-1 ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (ఐజీ) చంద్రశేఖర్ రెడ్డి గురువారం సిద్దిపేట జిల్లా రాజగోపాల్పేట పోలీస్ స్టేషన్ను సందర్శించి వార్షిక తనిఖీలు నిర్వహించారు. పోలీస్ స్టేషన్కు చేరుకున్న ఐజీకి సిద్దిపేట పోలీస్ కమిషనర్ సాధన రష్మీ పెరుమాళ్ మొక్కను అందజేసి స్వాగతం పలికారు. అనంతరం పోలీసుల గౌరవ వందనం స్వీకరించిన ఐజీ స్టేషన్ ఆవరణలో మొక్కను నాటారు.

● సిబ్బంది సమస్యలపై ఆరా.. శాంతిభద్రతలపై సమీక్ష

ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ సిబ్బందితో ఐజీ ప్రత్యేకంగా మాట్లాడి వారి విధి నిర్వహణ తీరును తెలుసుకున్నారు. విధి నిర్వహణలో ఎదురవుతున్న ఇబ్బందులు, వ్యక్తిగత, వృత్తిపరమైన సమస్యలపై ఆరా తీశారు. స్టేషన్ పరిధిలో శాంతిభద్రతల పరిస్థితి, తరచూ నమోదవుతున్న నేరాలు, వాటి నియంత్రణకు తీసుకుంటున్న చర్యలపై అధికారులతో సమీక్షించారు. మారుతున్న కాలానికి అనుగుణంగా పోలీసు విధుల్లోనూ అనేక మార్పులు చోటుచేసుకుంటున్నాయని, పాతకాలంతో పోలిస్తే ప్రస్తుతం పోలీసు వ్యవస్థ మరింత ఆధునికంగా మారిందని ఐజీ పేర్కొన్నారు. అదే సమయంలో నేరాల స్వరూపం కూడా మారుతున్న నేపథ్యంలో ముఖ్యంగా పెరుగుతున్న సైబర్ నేరాలను అరికట్టేందుకు సిబ్బంది ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై నిరంతరం అవగాహన పెంపొందించు కోవాలని సూచించారు. వివిధ రకాల నేరాల పట్ల ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని ఆదేశించారు.

● సిబ్బంది ఆరోగ్యమే విధి నిర్వహణకు బలం

పోలీసు సిబ్బంది నిజాయితీ, నిబద్ధతతో విధులు నిర్వర్తించాలని ఐజీ సూచించారు. విధి నిర్వహణతో పాటు వ్యక్తిగత ఆరో గ్యంపై కూడా ప్రత్యేక శ్రద్ధ చూపాలని, క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు, ఆరోగ్య ప్రొఫైలింగ్ చేయించుకోవాలని తెలి పారు. ప్రతిరోజూ వ్యాయామం చేస్తూ శారీరక దృఢత్వాన్ని కాపా డుకోవాలని సూచించారు. విధి నిర్వహణలో ఉన్నా, వ్యక్తి గత పనుల నిమిత్తం బయటకు వెళ్లినా ద్విచక్ర వాహనం నడిపే ప్ర తి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని స్పష్టం చేశారు.

● రికార్డుల పరిశీలన.. కేసుల దర్యాప్తుపై ఆరా

అనంతరం పోలీసు సిబ్బంది కిట్ ఆర్టికల్స్ను పరిశీలించి వాటి నిర్వహణపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. స్టేషన్ ఆవరణలో ఉన్న కేసులకు సంబంధించిన వాహనాలను తనిఖీ చేశారు. రిసెప్షన్ విభాగం పనితీరు, ప్రతి సంవత్సరం స్టేషన్కు అందుతున్న ఫిర్యాదుల సంఖ్య, వాటిపై తీసుకుంటున్న చర్యలను సమీక్షించారు. స్టేషన్ రికార్డులు, క్రైమ్ రిజిస్టర్లు, పెండింగ్ కేసులు, దర్యాప్తులో ఉన్న కేసులు, న్యాయస్థానాల్లో విచారణ దశలో ఉన్న కేసుల పురోగతిని క్షుణ్ణంగా పరిశీలిం చారు. ప్రతి కేసులో నాణ్యమైన దర్యాప్తు చేపట్టి నిందితులకు చట్టప్రకారం శిక్షలు పడేలా చర్యలు తీసుకోవాలని అధికా రులను ఆదేశించారు. దర్యాప్తు ప్రక్రియలో నిర్దేశిత ప్రామాణిక నిర్వహణ విధానాలను (ఎస్ఓపీ) కచ్చితంగా పాటించాలని స్పష్టం చేశారు.

● గ్రామాల్లో సీసీ కెమెరాల ఏర్పాటుకు ప్రోత్సాహం

అసాంఘిక శక్తుల కార్యకలాపాలపై నిరంతర నిఘా కొనసాగించాలని, సైబర్ నేరాలు, రహదారి భద్రత, ట్రాఫిక్ నిబంధనలపై గ్రామీణ ప్రాంతాల్లోనూ ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. నేరాల నియంత్రణలో సీసీ కెమె రాల ప్రాధాన్యతను వివరించి, గ్రామాల్లో వాటి ఏర్పాటుకు ప్రజ లను ప్రోత్సహించాలని తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణతో పాటు ప్రజలకు నాణ్యమైన, పారదర్శకమైన పోలీసు సేవలు అందించడంలో అధికారులు, సిబ్బంది సమన్వ యంతో పనిచేయాలని ఐజీ చంద్రశేఖర్ రెడ్డి సూచించారు. ఈ తనిఖీల్లో సిద్దిపేట పోలీస్ కమిషనర్ సాధన రష్మి పెరుమాళ్, ఏసీపీ రవీందర్ రెడ్డి, సిద్దిపేట రూరల్ సీఐ విద్యాసాగర్, ఇన్స్పెక్టర్లు కిరణ్, లతీఫ్, రాజగోపాల్పేట ఎస్ఐ వివేక్, చిన్నకోడూరు ఎస్ఐ చంద్రమోహన్తో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

వాటర్ ట్యాంకర్ ఢీకొని సాఫ్ట్వేర్ ఇంజినీర్ మృతి



నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి న్యూస్ : వాటర్ ట్యాంకర్ ఢీకొని ద్విచక్రవాహనంపై వెళ్తున్న సాఫ్ట్వేర్ ఇంజినీర్ మృతి చెందిన ఘటన నల్లగండ్ల ఫ్లైఓవర్ సిగ్నల్ వద్ద గురువారం చోటుచేసుకుంది. పోలీసుల సమాచారం మేరకు.. బీరంగూడకు చెందిన ఏ. రాజ్కుమార్ (40) గురువారం మధ్యాహ్నం సుమారు 2 గంటల సమయంలో హోండా యాక్టివా (టూ 15 ఖీ 0112)పై గచ్చిబౌలి నుంచి పటాన్చెరు వైపు వెళ్తున్నారు. నల్లగండ్ల ఫ్లైఓవర్ సిగ్నల్ వద్దకు చేరుకోగానే టూ 08 ఖూ 8274 నంబరు గల వాటర్ ట్యాంకర్ పక్క నుంచి ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన రాజ్కుమార్ను ఆసు పత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు తెలిసింది.మృతుడు సాఫ్ట్వేర్ ఇంజినీర్గా పనిచేస్తున్నారు. ఆయనకు 9, 5 సంవత్సరాల వయస్సున్న ఇద్దరు కుమారులు ఉన్నారు. కుటుంబానికి ఆధారమైన వ్యక్తి రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో బంధువులు, కుటుంబ సభ్యులు విషాదంలో మునిగిపో యారు.ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు

ధరణి కాలనీలో రోడ్లు, డ్రైనేజీ సమస్యలను పరిశీలించిన డిప్యూటీ కమిషనర్ శైలజ





కాంగ్రెస్‌లో కోవర్టు రాజకీయాలు చేస్తున్న అనిల్ రెడ్డి

- పార్టీ పెద్దలతో ఫొటోలు దిగుతూ స్థానిక నాయకులను తప్పుదోవ పట్టిస్తున్నారని కాంగ్రెస్ నేతల ఆరోపణ
- చిల్లర రాజకీయాలు మానుకోకుంటే తగిన బుద్ధి చెబుతాం
- ఆధారాలతో పార్టీ అధిష్ఠానానికి ఫిర్యాదు చేస్తాం



గజ్వేల్ (వర్గల్), / సయ్యద్ జహీర్ / నవంబర్ 12 (నమస్తే హైదరాబాద్):లివర్గల్ మండల కాంగ్రెస్ పార్టీలో అంతర్గత విభేదాలు మరోసారి భగ్గుమన్నాయి. మల్లారెడ్డిపల్లికి చెందిన అనిల్ రెడ్డిపై కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా కోవర్టు రాజకీ యాలు చేస్తూ, స్థానిక నాయకులపై దుష్ప్రచారం చేస్తున్నా రంటూ కాంగ్రెస్ నాయకులు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. పార్టీ పెద్దలతో దిగిన ఫొటోలను చూపిస్తూ కార్యకర్తలను, ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. వర్గల్ శివారులోని టీజీఆర్ గార్డెన్లో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి డాక్టర్ యాదగిరి, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పంజాల సాయిగౌడ్, సీనియర్ నాయకులు అంజిరెడ్డి, మల్లారెడ్డి, పిట్ల రాజు, మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ గత ఐదేళ్లుగా అనిల్ రెడ్డి వ్యవహరిస్తున్న తీరు కాంగ్రెస్ పార్టీ ప్రతిష్ఠకు భంగం కలిగించేలా ఉందని విమర్శించారు. గత రెండు దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీనే నమ్ముకుని అంకితభావంతో పనిచేస్తున్న తాము, పార్టీ కష్టకాలంలోనూ కార్యకర్తలకు అండగా నిలిచా మని పేర్కొన్నారు. వివిధ పార్టీల్లో తిరిగి కాంగ్రెస్లోకి వచ్చిన అనిల్ రెడ్డి, పార్టీ అగ్రనేతలతో దిగిన ఫొటోలను అడ్డుపెట్టుకుని స్థానికంగా తనకు ప్రత్యేక ప్రాధాన్యత ఉన్నట్లు ప్రచారం చేసుకుంటున్నారని ఆరోపించారు. మరోవైపు బీజేపీ, బీఆర్ఎస్ నేతలతో కలిసి తిరుగుతూ కాంగ్రెస్ నాయకులపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. మల్లారెడ్డిపల్లిలో జరిగిన ఫ్లెక్సీల దహనం ఘటనతో తమకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. ఈ విషయంలో తమ నిజాయితీని నిరూపించు కునేందుకు గ్రామంలోని చౌరస్తాలో ఉన్న ఆలయం వద్ద ప్రమాణం చేయడానికి తాము సిద్ధంగా ఉన్నామని ప్రకటిం చారు. అనిల్ రెడ్డి కూడా అందుకు సిద్ధం కావాలని సవాల్ విసిరారు. వర్గల్ మండల కాంగ్రెస్లో అనిల్ రెడ్డికి ఎలాంటి ప్రత్యేక వర్గం లేదా గ్రూపు లేదని, ఆయన ఒంట రిగానే రాజకీయాలు చేస్తున్నారని వ్యాఖ్యానించారు. పార్టీని తులసి మొక్కలా కాపాడుకుంటుంటే, అనిల్ రెడ్డి మాత్రం గం జాయి మొక్కలా మారి పార్టీకి నష్టం కలిగిస్తున్నారని ఘాటుగా విమర్శించారు. ఇప్పటికైనా తప్పుడు ప్రచారాలు, చిల్లర రాజకీయాలు మానుకోవాలని హెచ్చరించారు. అనిల్ రెడ్డి ఎవరెవరితో కలిసి రాజకీయాలు చేస్తున్నారు, ఏయే పార్టీల నేతలతో సంబంధాలు కొనసాగిస్తున్నారు అనే అంశాలపై తమ వద్ద ఉన్న ఆధారాలను పార్టీ పెద్దల ముందు ఉంచి అధికా రికంగా ఫిర్యాదు చేస్తామని తెలిపారు. పార్టీ క్రమశిక్షణకు విరుద్ధంగా వ్యవహరిస్తే సహించేది లేదని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు బాలేష్, శ్రీకాంత్, శ్రీహరి, వెంకటేష్, స్వామి, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

మేడిపల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి

మేడిపల్లి (నమస్తే హైదరాబాద్):మేడిపల్లి డివిజన్ పరిధిలోని ధరణి కాలనీలో నెలకొన్న రోడ్లు, డ్రైనేజీ సమస్యలపై నిన్న జోనల్ కమిషనర్ మరియు,డిప్యూటీ కమిషనర్ గారికి ఫిర్యాదు చేయడం జరిగింది.అలాగే ఈ విషయం పై డీసీసీ అధ్యక్షులు వజ్రేష్ యాదవ్ గారి ప్రత్యేక చొరవ తో అధికారుల మధ్య సమన్వయంతో,ఈరోజు మేడిపల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి గారితో కలిసి సందర్శించిన డిప్యూటీ కమిషనర్ శైలజ కాలనీ వాసులతో కలిసి ధరణి కాలనీలో క్షేత్రస్థాయిలో పర్యటించి, కాలనీలో నెలకొన్న రోడ్లు, డ్రైనేజీ సమస్యలను స్వయంగా పరిశీలి ంచారు.ఈ సందర్భంగా కాలనీ వాసులు తమ సమస్యలను వారి దృష్టికి తీసుకురాగా, వారి సమస్యలను పరిష్కరిస్తామని శైలజ గారు హామీ ఇచ్చారు.తుంగతుర్తి రవి మాట్లాడుతూ ప్రజలకు ఇబ్బందులు కలగకుండా మౌలిక వసతుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని, ప్రజా సమస్యల పరిష్కారమే తమ ప్రధాన లక్ష్యమని ఆయన తెలిపారు.
ఈ కార్యక్రమంలో ఏఈ సాయి కిరణ్, వర్క్ ఇన్స్పెక్టర్ లింగస్వామి,ధరణి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు, మరియు కమిటీ స భ్య లు, కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ సమస్యలను వివరించారు.

అయ్యప్ప స్వామి దేవస్థాన అభివృద్ధికి రూ.7,00,116 విరాళం.. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మాద్రి పృథ్వీరాజ్ దాతృత్వం



పఠాన్ చెరు /నమస్తే హైదరాబాద్ నవంబర్ 12:-
విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవం సందర్భంగా దేవస్థానాన్ని సం దర్శించి భారీ విరాళం అందజేత -- పృథ్వీరాజ్ సన్మానించిన ఆలయ కమిటీ సభ్యులు..బీరంగూడ: ఆధ్యాత్మిక కార్యక్రమా లకు, దేవాలయాల అభివృద్ధికి తనవంతు సహకారం అందిం చడంలో ఎల్లప్పుడూ ముందుండే బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, ఎండీర్ ఫౌండేషన్ కో-ఫౌండర్ మాద్రి పృథ్వీరాజ్ గారు మరోసారి తన సేవాభావాన్ని చాటుకున్నారు. పటాన్చెరు నియో జకవర్గం, అమీన్పూర్ పరిధిలోని బీరంగూడలో నిర్మా ణంలో ఉన్న శ్రీ అయ్యప్ప స్వామి దేవస్థాన అభివృద్ధికి(ద్వార పాలకుల మండపం నిర్మాణం కోసం) రూ.7,00,116 (ఏడు లక్షల నూట పదహారు రూపాయలు) విరాళాన్ని అందజేశారు. ఈ నెల 22న నిర్వహించనున్న శ్రీ అయ్యప్ప స్వామి వారి విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవాన్ని పురస్కరించుకుని పృథ్వీరాజ్ దేవస్థానాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులతో సమావేశమై విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవ ఏర్పాట్లు, దేవస్థాన నిర్మాణం, అభివృద్ధి పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా పృథ్వీరాజ్ మాట్లాడుతూ.. భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు, ఆధ్యాత్మిక విలువలకు దేవాలయాలు ప్రతీకలని అన్నారు. దేవాలయాలు కేవలం ప్రార్థనా మందిరాలే కాకుండా భక్తి, ఐక్యత, సేవాభావం, సామాజిక సమైక్యతను పెంపొందించే పవిత్ర ఆధ్యాత్మిక కేంద్రాలని పేర్కొన్నారు.దేవాలయాల పరిరక్షణ, అభివృద్ధి ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని, ధార్మిక, ఆధ్యాత్మిక కార్యక్ర మాల నిర్వహణలో భక్తులు, దాతలు తమవంతు సహకారం అందించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు పృథ్వీరాజ్ ను శాలువాతో సత్కరించి, దేవస్థాన అభివృద్ధికి ఇచ్చిన విరాళానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు, ప్రముఖులు, అయ్యప్ప స్వామి భక్తులు, ఎంపీర్ యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

గీత కార్మికుని పరమర్శించిన జిల్లా కార్యదర్శి బాల్నే వెంకట మల్లయ్య



జనగామ జిల్లా దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్): దేవరుప్పుల మండలం చిన్న మడ్డూర్ గ్రామానికి చెందిన ముసి గంపలు భాస్కర్, సన్నాఫ్ సత్తయ్య రోజు వారి వృత్తిలో భాగంగా తేదీ 08 /11/ 2026 రోజున సాయంత్రం ఐదు గంటలకు తాడి చెట్టు ఎక్కి దిగుతుండగా కాలు జారీ కింద పడడం జరిగింది. తోటి గీత కార్మికులు కుటుంబ సభ్యులు కలిసి జనగామ జిల్లా ఏరియా హాస్పిటల్ లొ ట్రీట్మెంట్ పొంది డిశ్చార్జ్ అయి ఇంటికి వచ్చిన భాస్కర్, గురువారం కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బాల్నే వెంకట మల్లయ్య. రాష్ట్ర కమిటీ సభ్యులు పరిధిల భాస్కర్ గౌడ్ వారిని పరామర్శించి వారు ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,భాస్కర్ కుటుం బానికి ప్రభుత్వం ఐదు లక్షల రూపాయలు ఎక్స్ గ్రేషియా వృత్తి చేసే ప్రతి గీత కార్మికులకు కాటమయ్య సేఫ్టీ కిట్లు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాము .వారితో పాటు మండల కార్యదర్శి ఉడుగుల ప్రభాకర్, టిసిఎస్ అధ్యక్షులు బుసిగంపల నరేష్, గౌడ్ ఉపా ధ్యక్షులు బత్తిని సుదర్శన్, కమిటీ సభ్యులు ముసిగంపల ఐలయ్య, రాంపల్లి పరమేష్, రాం పల్లి శ్రీనివాస్, మూసి గంపల కృష్ణమూర్తి, పరిధిల కృష్ణమూర్తి, ఉప సర్పంచ్ మూసి గంపల, వెంకన్న, తదితరులు, పాల్గొన్నారు .

శోధనలో నైతికత, జవాబుదారీతనం అవశ్యం

- వర్చువల్ సెషన్ లో స్పష్టీకరించిన అసోసియేట్ రీసెర్చ్ ఇంటిగ్రిటీ అనలిస్ట్ సౌమ్య నాయర్



పఠాన్ చెరు /నమస్తే హైదరాబాద్ నవంబర్ 12:-భారతదేశంలో వేగంగా విస్తరిస్తున్న పరిశోధన పర్యావరణ వ్యవస్థలో పరిశోధన నైతికత, బాధ్యతాయుతమైన ప్రచురణ, సంస్థాగత జవాబుదారీతనం ప్రాముఖ్యత పెరుగుతోందని అసోసియేట్ రీసెర్చ్ ఇంటిగ్రిటీ అనలిస్ట్ సౌమ్య నాయర్ స్పష్టీకరించారు. భారత ప్రభుత్వ ప్రధాన శాస్త్రీయ సలహాదారు కార్యాలయం సహకారంతో, స్ప్రింగర్ నేచర్ తన 'రైజ్-ఉత్తాన్' కార్యక్రమంలో భాగంగా, 'పరిశోధన సమగ్రత'పై ఒక వర్చువల్ ముఖా ముఖి కార్యక్రమాన్ని గురువారం గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో నిర్వహించారు. గీతమ్ ను ఒక కీలక సంస్థాగత భాగస్వామిగా గుర్తించి, స్ప్రింగర్ నేచర్ ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసింది. ప్రపంచవ్యాప్త విశ్వాసం, విశ్వసనీయతను బలోపేతం చేయడానికి, పరిశోధనలో శ్రేష్ఠతతో పాటు సమగ్రత, పారదర్శకత, బాధ్యతాయుతమైన మూల్యాం కనం కూడా ఉండాలని నాయర్ ఉద్ఘాటించారు.భారతదేశ పరిశోధన రంగంలోని అవకాశాలు, సవాళ్లను ప్రముఖంగా ప్రస్తావిస్తూ, పరిశోధన దుష్ప్రవర్తన, పేపర్ మిల్లులు, దోపిడీ ప్రచురణ, అసమాన సంస్థాగత సామర్థ్యం వంటి ఆందోళనలను ఆమె చర్చించారు. పరిమాణాత్మక, గుణాత్మక సహకారాలను గుర్తించే సమతుల్య పరిశోధన మూల్యాంకనం యొక్క ఆవశ్యకతను కూడా ఆమె నొక్కి చెప్పారు.
నైతిక పరిశోధన పద్ధతులు, ఓపెన్ యాక్సెస్, ఓపెన్ సైన్స్, బాధ్యతా యుతమైన ప్రచురణలపై విలువైన అంతర్దృష్టులను అందించడంతో పాటు, రైజ్-ఉత్తాన్ కార్యక్రమంతో సంస్థాగత భాగస్వామ్యం యొక్క వ్యూహాత్మక ప్రయోజనాలను కూడా ఆమె వివరించారు.
విద్యా ప్రచురణ, పరిశోధన సమగ్రత రంగంలో తనకున్న ఐదేళ్ల అనుభవాన్ని ఉపయోగించి నాయర్ పరిశోధన సమగ్రతను విద్యా నైపుణ్యానికి మూలస్తంభంగా చేసుకోవాలని సంస్థలను ప్రోత్సహించారు.
గీతంలోని కేంద్ర పరిపాలనా కార్యాలయం, పరిశోధన, అభివృద్ధి సంచాలకులు ప్రొఫెసర్ రామగోపాల్
ఈ సమావేశాన్ని నిర్వహించారు. పలువురు అధ్యాపకులు, పరిశోధక విద్యార్థులు ఈ వర్చువల్ ముఖాముఖి చర్చలో చురుకుగా పాల్గొని, పరిశోధన సమగ్రతకు సంబంధించిన వివిధ అంశాలపై ప్రశ్నలు అడిగి, తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు.

నమస్తే హైదరాబాద్
మీ గళం.. మా కలం...!
NAMASTHE HYDERABAD
తెలుగు దిన పత్రిక
RNI No: APTEL/2012/45237

కవిత పర్యటనకు నియోజకవర్గ ప్రజలకు కుంకుమార్చనతో ప్రత్యేక ఆహ్వానం

- తెలంగాణ రక్షణ సేన కార్యాలయ నిర్మాణానికి భూమిపూజ.. ఘన స్వాగతానికి ఏర్పాట్లు..



సిద్దిపేట జిల్లా ప్రతినిధి, / సయ్యద్ జహీర్ / నవంబర్ 12 (నమస్తే హైదరాబాద్):తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత శుక్రవారం సిద్దిపేటలో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా రంగధాంపల్లి చౌరస్తాలోని తెలంగాణ అమరవీరుల స్తూపం సమీపంలో తెలంగాణ రక్షణ సేన పార్టీ కార్యాలయ భవన నిర్మాణానికి ఉదయం 10 గంటలకు భూమిపూజ నిర్వహించనున్నారు. హైదరాబాద్, నిజామాబాద్ తర్వాత సిద్దిపేటలో పార్టీ కార్యాలయ నిర్మాణానికి శ్రీకారం చుట్టడం ప్రాధాన్యత సంతరించుకుంది. కవిత పర్యటన సందర్భంగా ఆమెకు ఘన స్వాగతం పలికేందుకు పార్టీ నాయకులు, కార్యకర్తలు ఏర్పాట్లు చేస్తున్నారు.

- కవితమ్మ భూమిపూజ కార్యక్రమానికి కుంకుమార్చనతో ప్రజలకు ఆహ్వానం

కవితమ్మ సిద్దిపేట పర్యటన సందర్భంగా తెలంగాణ రక్షణ సేన పార్టీ కార్యాలయ నిర్మాణానికి నిర్వహించనున్న భూమిపూజ కార్యక్రమానికి నియోజకవర్గ ప్రజలను ప్రత్యేకంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ఇన్‌చార్జి సతీమణి చల్లారం నవిత అలియాస్ కవిత మల్లారెడ్డి స్వయంగా ప్రజల ఇళ్లకు వెళ్లి మహిళలకు కుంకుమ బొట్టు పెట్టి మర్యాదపూర్వకంగా ఆహ్వానం పలికారు. సంప్రదాయబద్ధంగా ఆహ్వానిస్తూ కార్యక్రమానికి హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎల్లం రమేష్, కమలాకర్, నగేష్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



- కవిత పర్యటన ఇలా..

శుక్రవారం ఉదయం 7 గంటలకు హైదరాబాద్‌లోని బంజారాహిల్స్ నివాసం నుంచి బయలుదేరి 9 గంటలకు సిద్దిపేటకు చేరుకోనున్నారు. తొలుత శ్రీఉమా పార్థివ కోటిలింగేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. అనంతరం ఇక్బాల్ మినార్ సమీపంలోని జానుల్లా షా దర్గాలో చాదర్ సమర్పిస్తారు. ఆ తర్వాత ఆర్డీఓ కార్యాలయం సమీపంలోని సీఎస్ఐ చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు చేస్తారు. అనంతరం ఉదయం 10 గంటలకు రంగధాంపల్లి చౌరస్తాలో తెలంగాణ రక్షణ సేన పార్టీ కార్యాలయ నిర్మాణానికి భూమిపూజ చేసి శంకుస్థాపన చేస్తారు. ఉదయం 11 గంటలకు నిర్మాణ స్థలంలో మీడియాతో మాట్లాడనున్నారు. కవిత పర్యటన నేపథ్యంలో సిద్దిపేటలో రాజకీయ
పాటు పార్టీ అభిమానుల్లో
ఆసక్తి నెలకొంది.

బీజేపీ సీనియర్ నాయకులు గురు ప్రసాద్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వడ్డేపల్లి రాజేశ్వరరావు



నమస్తే హైదరాబాద్, నవంబర్ 12(కూకట్ పల్లి): స్వచ్ఛ భారత్ మాజీ కన్వీనర్, వసంత్ నగర్ డివిజన్ బీజేపీ సీనియర్ నాయకులు గురు ప్రసాద్ జన్మదినాన్ని పురస్కరించుకుని గురువారం ఆయన కుటుంబ సభ్యులతో కలిసి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు ని వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వడ్డేపల్లి రాజేశ్వరరావు, గురు ప్రసాద్ కి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం పార్టీ పట్ల ఆయనకున్న అంకితభావాన్ని, పార్టీ బలోపేతానికి మరియు ప్రజాసేవలో అందిస్తున్న సేవలను కొనియాడారు. గురు ప్రసాద్ ఆయురా రోగ్యాలతో, సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు జీవిస్తూ మరిన్ని సంవత్సరాలు ప్రజలకు, పార్టీకి సేవలందించాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కెపిహెచ్ బి కంటెస్టెంట్ కార్పొరేటర్ ప్రీతం రెడ్డి కెపిహెచ్బి డ వసంత నగర్ డివిజన్ లలోని నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

చకుముఖి టాలెంట్ టెస్టులో శ్రీవాణి విద్యార్థుల ప్రతిభా పతాకం

- టాలెంట్ టెస్టులో శ్రీవాణి విద్యార్థుల ప్రతిభా పతాకం
- మండల స్థాయి పోటీలకు ముగ్గురు విద్యార్థుల ఎంపిక
- అభినందించిన పాఠశాల యాజమాన్యం

సిద్దిపేట జిల్లా ప్రతినిధి, / సయ్యద్ జహీర్ / నవంబర్ 12 (నమస్తే హైదరాబాద్):విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీస్తూ వారిలో సృజనాత్మక ఆలోచనా శక్తిని పెంపొందించే లక్ష్యంతో నిర్వహించిన చకుముఖి టాలెంట్ టెస్టులో సిద్దిపేట శ్రీవాణి పాఠశాల విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి పాఠశాల కీర్తిని చాటారు. పాఠశాల స్థాయిలో నిర్వహించిన ఈ ప్రతిభా పరీక్షలో విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని తమ విజ్ఞానం, ఆలోచనా నైపుణ్యాలు, మేధో సామర్థ్యాన్ని ప్రదర్శించారు. ఈ పరీక్షలో ప్రతిభ కనబరిచిన పదో తరగతి విద్యార్థిని పి దీక్షిత, తొమ్మిదో తరగతి విద్యార్థి కె అభినవ్, ఎనిమిదో తరగతి



విద్యార్థిని ఎం సహస్ర మండల స్థాయి చకుముఖి పోటీలకు ఎంపికయ్యారు. ఈ నెల 21న నిర్వహించనున్న మండల స్థాయి పోటీల్లో వీరు పాఠశాల తరఫున పాల్గొననున్నారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ సీహెచ్ సత్యం మాట్లాడుతూ విద్యార్థుల్లో పుస్తక పరిజ్ఞానంతో పాటు సృజనాత్మకత, తార్కిక ఆలోచన, సమస్యలను పరిష్కరించే సామర్థ్యాన్ని పెంపొందించడానికి ఇలాంటి ప్రతిభా పరీక్షలు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థిలోనూ ఏదో ఒక ప్రత్యేక ప్రతిభ దాగి ఉంటుందని, దానిని గుర్తించి ప్రోత్సహించినప్పుడే వారు ఉన్నత శిఖరాలను అధిరోహించ గలరని తెలిపారు. విద్యార్థులు చదువుతోపాటు వివిధ పోటీల్లో పాల్గొంటూ తమ ప్రతిభను నిరూపించుకోవాలని సూచించారు. మండల స్థాయి పోటీలకు ఎంపికైన ముగ్గురు విద్యార్థులను పాఠశాల డైరెక్టర్, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు ప్రత్యేకంగా అభినందించారు. రాబోయే పోటీల్లోనూ ఇదే ఉత్సాహంతో పాల్గొని మరిన్ని విజయాలు సాధించి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థుల విజయంతో పాఠశాలలో ఆనందోత్సాహాలు నెలకొన్నాయి.

ఘనంగా సింగపురం ఇందిరా జన్మదిన వేడుకలు

- మల్లికుదుర్లలో కేక్ కట్ చేసి సంబరాలు.. పండ్ల పంపిణీ



వేలేరు, నవంబర్ 12, నమస్తే హైదరాబాద్: హనుమకొండ జిల్లా వేలేరు మండలంలోని మల్లికుదుర్ల గ్రామంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి సింగపురం ఇందిరా జన్మదిన వేడుకలను గురువారం మల్లికుదుర్ల గ్రామంలో ఘనంగా నిర్వహించారు. గ్రామ బస్టాండ్ వద్ద కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, యువకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, బాణసంచా పేల్చి సంబరాలు జరుపుకున్నారు. తెలిపారు. అనంతరం పండ్ల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

భూముల లీ-సర్వే పనులను పరిశీలించిన జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డి. విజయేందర్ రెడ్డి



మేడ్చల్ జిల్లా (నమస్తే హైదరాబాద్) :మేడ్చల్ మండలం, గోసాయిగూడ గ్రామంలో జరుగుతున్న భూముల రీ-సర్వే పనులను ఈరోజు మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డి. విజయేందర్ రెడ్డి గారు క్షేత్రస్థాయిలో పర్యటించి పరిశీలించారు.
ఈ సందర్భంగా ఆయన రీ-సర్వే ప్రక్రియ జరుగుతున్న తీరును, హద్దుల గుర్తింపు మరియు రికార్డుల నమోదు వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. భూముల రీ-సర్వే పనులను అత్యంత పారదర్శకంగా, ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా సకాలంలో పూర్తి చేయాలని అధికారులకు మరియు సర్వే బృందానికి అదనపు కలెక్టర్ గారు దిశానిర్దేశం చేశారు.
ఈ పర్యటనలో మేడ్చల్ తహసీల్దార్ భూపాల్, గ్రామ పరిపాలనా అధికారి జిపిఓ, మరియు సర్వే బృందం సభ్యులు పాల్గొన్నారు.

పేద ప్రజలకు వైద్య ఖర్చుల భారం తగ్గించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



జనగాం జిల్లా దేవరుప్పుల(నమస్తే హైదరాబాద్) : దేవరుప్పుల మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన అనారోగ్య బాధితులకు ముఖ్యమంత్రి సహాయ నిధి సీఎంఆర్ఎఫ్ ద్వారా మంజూరైన ఆర్థిక సహాయాన్ని పాలకుర్తి శాసనసభ్యురాలు శ్రీమతి మామిడాల యశస్విని రెడ్డి అందజేశారు. వివిధ అనారోగ్య సమస్యలతో ఆసుపత్రుల్లో చికిత్స పొందిన 23 మంది బాధితులకు మొత్తం రూ.11,17,000 విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీమతి యశస్విని రెడ్డి గారు మాట్లాడుతూ.పేద, మధ్యతరగతి కుటుంబాలకు అనారోగ్య సమస్యలు ఎదురైనప్పుడు వైద్య ఖర్చులు తీవ్ర ఆర్థిక భారంగా మారుతున్నాయని, అలాంటి క్లిష్ట పరిస్థితుల్లో ముఖ్యమంత్రి సహాయ నిధి బాధిత కుటుంబాలకు ఎంతో అండగా నిలుస్తోందని అన్నారు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఎవరికీ మెరుగైన వైద్యం అందకుండా ఉండకూడదనే ఉద్దేశంతో ప్రజా ప్రభుత్వం సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా అర్హులైన బాధితులకు ఆర్థిక సహాయం అందిస్తోందని తెలిపారు.ప్రజల ఆరోగ్యం, సంక్షేమానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని, నిరుపేద కుటుంబాలకు వైద్యపరంగా



భరోసా కల్పించడమే లక్ష్యంగా సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని పేర్కొన్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న బాధితులకు ప్రభుత్వ పరంగా అందాల్సిన సహాయాన్ని అందించేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు.
పాలకుర్తి నియోజకవర్గ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, వారి కష్టసుఖాల్లో తోడుగా ఉంటానని, ప్రజా సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి నిరంతరం కొనసాగిస్తానని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి భరోసా ఇచ్చారు.
ఈ సందర్భంగా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు మంజూరు కావడంతో లబ్ధిదారులు ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దావెరా అనిల్ కుమార్ , ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, లబ్ధిదారులు మరియు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

సిద్దిపేట క్రికెట్ స్టేడియంలో మహిళా క్రికెట్‌కు రాష్ట్రస్థాయి వేదిక



- జాతీయ, రాష్ట్రస్థాయి మ్యాచ్‌లు నిర్వహించే స్థాయికి స్టేడియం అభివృద్ధి
- ఎమ్మెల్యే హరీశ్‌రావు
- అండర్-19 మహిళా రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలను ప్రారంభించిన మాజీ మంత్రి

సిద్దిపేట జిల్లా ప్రతినిధి, / సయ్యద్ జహీర్ / నవంబర్ 12 (నమస్తే హైదరాబాద్):
సిద్దిపేట క్రికెట్ స్టేడియంను జాతీయ, రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలు నిర్వహించే స్థాయికి అభివృద్ధి చేసుకున్నామని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. గురువారం సిద్దిపేట క్రికెట్ స్టేడియంలో నిర్వహిస్తున్న అండర్-19 తెలంగాణ రాష్ట్రస్థాయి మహిళా క్రికెట్ పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ గతంలో సిద్దిపేట క్రికెట్ స్టేడియంలో ఎన్నో రాష్ట్రస్థాయి, రంజీ స్థాయి క్రికెట్ మ్యాచ్‌లు నిర్వహించామని గుర్తు చేశారు. ప్రస్తుతం రాష్ట్రస్థాయి మహిళా క్రికెట్ పోటీ లకు సిద్దిపేట స్టేడియం వేదిక కావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. క్రీడల్లో పురుషులతో సమానంగా మహిళా క్రీడాకారులు కూడా పోటీపడి తమ ప్రతిభను నిరూపించుకోవాలని పిలుపునిచ్చారు. సిద్దిపేట నుంచి ఇప్పటికే ఎంతోమంది క్రీడాకారులు రంజీ జట్టుకు ఎంపికై ప్రతిభ చాటారని తెలిపారు. స్థానికంగా క్రీడాకారులకు అవసరమైన అన్ని సౌకర్యాలను కల్పించామని పేర్కొన్నారు. మహిళా క్రీడాకారులు ఈ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి, భవిష్యత్తులో రంజీ జట్టుకు ఎంపికై ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షిం చారు. సిద్దిపేట క్రీడారంగం మరింత అభివృద్ధి చెందాలని, ఇక్కడి క్రీడాకారులు రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించి పట్టణానికి మంచి పేరు తీసుకురావాలని హరీశ్‌రావు
ఆశాభావం వ్యక్తం చేశారు.

ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల్లో పోటీతత్వం పెంచాలి

- పదేళ్లుగా పదో తరగతి విద్యార్థులను ప్రోత్సహిస్తున్నా
- వారి అభివృద్ధికి మరింత సహకారం అందిస్తా
- చదువుకో తెలంగాణ కార్యక్రమం అభినందనీయం
- విజేతలకు రూ.7.50 లక్షల నగదు బహుమతుల పంపిణీ
- మాజీ మంత్రి హరీశ్‌రావు





సిద్దిపేట జిల్లా ప్రతినిధి, / సయ్యద్ జహీర్ / నవంబర్ 12 (నమస్తే హైదరాబాద్):ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పేద విద్యార్థుల్లో చదువుపై ఆసక్తితో పాటు పోటీ తత్వాన్ని పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ ప్రోత్సాహం అందించాలని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. పదో తరగతి విద్యార్థులకు ప్రోత్సాహం అందించడం తన మనసుకు నచ్చిన కార్యక్రమమని, గత పదేళ్లుగా సిద్దిపేటలో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులను ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. గురువారం సిద్దిపేటలోని తన క్యాంపు కార్యాలయంలో శ్రీరామ్ గ్రూప్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన 'చదువుకో తెలంగాణ' పోటీల్లో విజేతలుగా నిలిచిన పదో తరగతి విద్యార్థులకు హరీశ్‌రావు నగదు బహుమతుల చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పదేళ్లుగా పదో తరగతి విద్యార్థులను ప్రోత్సహిస్తూ, తన సొంత ఖర్చులతో ప్రతిభావంతులైన 50 మంది విద్యార్థులకు ఐప్యాడ్‌లు అందిస్తున్నామని, విద్యార్థుల కోసం సాయంత్రం అల్పాహారం కూడా ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఎక్కువగా పేద కుటుంబాలకు చెందిన పిల్లలు చదువుకుంటారని, అలాంటి విద్యార్థులను ప్రోత్సహించడం ఎంతో సంతోషాన్నిస్తుందని పేర్కొన్నారు. శ్రీరామ్ గ్రూప్స్ ఆధ్వర్యంలో 'చదువుకో తెలంగాణ' పేరుతో విద్యార్థులకు పోటీలు నిర్వహించి, విజేతలకు నగదు బహుమతులు అందించడం అభినందనీయ మన్నారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో మరింత ఉత్సాహాన్ని, ఆత్మవిశ్వాసాన్ని పెంచుతాయని చెప్పారు. భవిష్యత్తులో కూడా ఈ కార్యక్రమానికి తన సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ పోటీల్లో జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం సాధించిన విద్యార్థికి రూ.2 లక్షలు, సిద్దిపేట, హుస్నాబాద్, గజ్వేల్, దుబ్బాక, జనగామ నియోజకవర్గాల స్థాయి విజేతలకు ఒక్కొక్కరికి రూ.లక్ష చొప్పున, మండల స్థాయి విజేతలకు ఒక్కొక్కరికి రూ.10 వేల చొప్పున మొత్తం రూ.7.50 లక్షల నగదు బహుమతులను చెక్కుల రూపంలో అందజేశారు.

కరువు బాధిత రైతులకు రుణ ఉపశమనం కల్పించాలి

- బ్యాంకర్లు మానవతా దృక్పథంతో వ్యవహరించాలి
- అదనపు కలెక్టర్ లక్ష్మీ కిరణ్





జిల్లా ప్రతినిధి, / సయ్యద్ జహీర్ / నవంబర్ 12 (నమస్తే హైదరాబాద్): కరువు ప్రభావంతో నష్టపోయిన రైతులకు బ్యాంకులు రుణ ఉపశమనం కల్పించాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) లక్ష్మీ కిరణ్ సూచించారు. అర్హులైన రైతులకు ప్రభుత్వ నిబంధనలు, ఆర్బీఐ మార్గదర్శకాల ప్రకారం రుణాల పునర్వ్యవస్థీకరణ, రుణ చెల్లింపుల గడువు పొడిగింపు, అదనపు రుణ సదుపాయాలు కల్పించాలని కోరారు. గురువారం సిద్దిపేట ఐడీఓసీ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రత్యేక జిల్లా స్థాయి బ్యాంకర్ల సమావేశానికి ఆమె అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఖరీఫ్ 2026 సీజన్‌లో కరువు ప్రభావానికి గురైన జిల్లాలోని ఎనిమిది మండలాల పరిస్థితిపై చర్చించారు. వీటిలో ఒక మండలాన్ని తీవ్ర కరువు ప్రభావిత ప్రాంతంగా, ఏడు మండలాలను మధ్యస్థ కరువు ప్రభావిత ప్రాంతాలుగా ప్రభుత్వం గుర్తించినట్లు తెలిపారు. కరువు కారణంగా ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతులకు బ్యాంకులు అండగా నిలవాలని అదనపు కలెక్టర్ సూచించారు. పంట రుణాల పునర్వ్యవస్థీకరణ, రుణ చెల్లింపులపై మారటోరియం, చెల్లింపు గడువు పొడిగింపుతో పాటు అవసరమైన అదనపు రుణాలు అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. వ్యవసాయంతో పాటు పాడి పరిశ్రమ, గొర్రెలు, మేకల పెంపకం, కోళ్ల పరిశ్రమ, చేపల పెంపకంపై ఆధారపడిన వారికి కూడా అర్హత మేరకు రుణ సహకారం అందించాలని కోరారు.

● జిల్లా రుణ ప్రణాళికలో 46.56 శాతం పురోగతి

2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి సిద్దిపేట జిల్లాలో బ్యాంకులు ఇప్పటివరకు రూ.5,507.38 కోట్ల రుణాలను మంజూరు చేశాయి. దీంతో వార్షిక లక్ష్యంలో 46.56 శాతం పురోగతి సాధించినట్లు సమావేశంలో వెల్లడించారు. ఇందులో ప్రాధాన్యతా రంగాలకు రూ.3,905.08 కోట్లు, ప్రాధాన్యతేతర రంగాలకు రూ.1,602.30 కోట్ల రుణాలు మంజూరు చేశారు. ప్రాధాన్యతా రంగాల్లో 40.36 శాతం, ప్రాధాన్యతేతర రంగాల్లో 74.37 శాతం లక్ష్యాన్ని సాధించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వ్యవసాయం, చిన్న తరహా పరిశ్రమలు, మహిళా స్వయం సహాయక సంఘాలు, విద్య, గృహ నిర్మాణం తదితర రంగాలకు రుణాలు అందించడంలో బ్యాంకులు మరింత చొరవ చూపాలన్నారు. రైతులు, మహిళా సంఘాలు, యువ పారిశ్రామికవేత్తలు, చిన్న వ్యాపారులకు రుణ సహకారం అందించాలని సూచించారు. వార్షిక రుణ లక్ష్యాలను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. సమావేశంలో వివిధ బ్యాంకుల ప్రాంతీయ అధికారులు, జిల్లా సమన్వయకర్తలు, బ్యాంకు శాఖల ప్రతినిధులు, ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఖైదీల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సారించిన జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి

- సిద్దిపేట జిల్లా జైలును సందర్శించి ఖైదీల సమస్యలు, సౌకర్యాలపై ఆరా



సిద్దిపేట జిల్లా ప్రతినిధి, / సయ్యద్ జహీర్ / నవంబర్ 12 (నమస్తే హైదరాబాద్): ఖైదీల హక్కుల పరిరక్షణతో పాటు వారికి మెరుగైన వసతులు, న్యాయ సహాయం అందేలా చర్యలు తీసుకోవడంపై జిల్లా న్యాయసేవాధికార సంస్థ ప్రత్యేక దృష్టి సారించింది. ఇందులో భాగంగా జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి కె సౌజన్య గురువారం సిద్దిపేట జిల్లా జైలును సందర్శించారు. తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ, హైదరాబాద్ మరియు సిద్దిపేట జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఛైర్మన్ జి సుదర్శన్ ఆదేశాల మేరకు ఆమె ఈ పర్యటన చేపట్టారు. ఈ సందర్భంగా జైలులోని ఖైదీలతో నేరుగా మాట్లాడి వారి యోగక్షేమాలు, వ్యక్తిగత సమస్యలు, జైలులో ఎదుర్కొంటున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఖైదీల వంటగది, నిల్వ గది, మరుగుదొడ్లను పరిశీలించారు. ఖైదీలకు అందిస్తున్న ఆహార నాణ్యత, భోజన సదుపాయాలు, ఇతర మౌలిక వసతుల గురించి జిల్లా జైలు సూపరింటెండెంట్ జి రత్నంను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కె సౌజన్య మాట్లాడుతూ ఖైదీలు జైలులో సత్ప్రవర్తనతో మెలగాలని, తమ ప్రవర్తనలో మార్పు తెచ్చుకొని మంచి పౌరులుగా సమాజంలో తిరిగి స్థిరపడేందుకు కృషి చేయాలని సూచించారు. ఖైదీలకు సంబంధించిన సమస్యలను అడిగి తెలుసుకొని, ప్రతి ఒక్కరికీ న్యాయవాది ఉండేలా చూసుకోవాలని తెలిపారు. న్యాయవాదులు లేని ఖైదీలకు ఉచితంగా న్యాయ సహాయం అందించేందుకు న్యాయ సేవాధికార సంస్థ అందుబాటులో ఉంటుందని వివరించారు. లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ న్యాయవాదులు ప్రతి వారం జైలును సందర్శించి, న్యాయవాదులు లేని ఖైదీలకు అవసరమైన న్యాయ సలహాలు, సహాయాన్ని అందిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా జైలు సూపరింటెండెంట్ జి రత్నం, డిప్యూటీ జైలర్ వి వికాస్, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ ఎం రవికుమార్, న్యాయసేవాధికార సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

అందం మాట దేవుడెరుగు.. ముఖంపై మొటిమలు నల్లమచ్చలు పోవడానికి వాడే స్కిన్‌కేర్ ప్రొడక్ట్ కాంబినేషన్స్‌తో జాగ్రత్త, ఎందుకో తెలుసా?

ముఖంపై మొటిమలు తగ్గాలన్నా, నల్లమచ్చలు పోవాలని, చర్మం మెరిసిపోవాలని రకరకాల స్కిన్ కేర్ ప్రొడక్ట్స్ వాడుతుంటారు మనలో చాలా మంది. కొందరైతే మంచి రిజల్ట్స్ రావాలనే ఉద్దేశంతో రెండు మూడు రకాల సీరమ్స్, క్రీమ్స్‌ను కలిపి వాడుతుంటారు. కానీ ఇలా చేస్తే.. ప్రయోజనం కంటే నష్టమే ఎక్కువగా ఉంటుంది. కొన్ని స్కిన్ కేర్ పదార్థాలు కలిపి వాడితే.. చర్మం సహజ రక్షణ పొర దెబ్బతిని, మంట, దురద, ఎర్రదనం వంటి సమస్యలు ఎదురవుతాయి. అందుకే ఏ పదార్థాలను కలిపి వాడకూడదు, ఏ కాంబినేషన్స్‌కు దూరంగా ఉండాలి వంటి విషయాలను తెలుసుకోవడం ముఖ్యం.చర్మం అందంగా, ప్రకాశవంతంగా, ఆరోగ్యంగా కనిపించాలని అందరూ కోరుకుంటారు. కొంతమంది.. సోషల్ మీడియాలో చూసిన చిట్కాలను, మార్కెట్లో దొరికే రకరకాల సీరమ్స్, క్రీమ్స్‌ను గుడ్డిగా ఫాలో అయిపోతుంటారు. ఒకటి కంటే ఎక్కువ పదార్థాలను కలిపి ముఖానికి అప్లయ్ చేస్తుంటారు. చర్మానికి ఏది పడితే అది వాడటం వల్ల అందం మాట దేవుడెరుగు, చర్మం మరింత డ్యామేజ్ అయ్యే రిస్క్ ఉంది.

కొన్ని స్కిన్‌కేర్ ప్రొడక్ట్స్‌ను ఒకేసారి వాడితే.. చర్మంపై చికాకు, మంట, ఎర్రబడటం, పొడిబారడం వంటి సమస్యలు ఎదురవుతాయని జబతీవబం అధ్యయనం పేర్కొంది. మరికొన్ని పదార్థాలు ఒకదాని ప్రభావాన్ని మరొకటి తగ్గిస్తాయి కూడా. అందుకే స్కిన్ కేర్ రొటీన్‌లో ఏ పదార్థాలను కలిపి ఉపయోగించకూడదో తెలుసుకోవడం చాలా ముఖ్యం. ఏయే పదార్థాలను కలిపి వాడకూడదో ఈ స్టోరీలో వివరంగా తెలుసుకుందాం.చర్మంపై ముడతలు తగ్గించడానికి, మొటిమలను కంట్రోల్ చేయడానికి రెటినాల్‌ను ఉపయోగిస్తుంటారు. అలాగే గ్లైకోలిక్ యాసిడ్, లాక్టిక్ యాసిడ్ లాంటి ఫ్రూట్ యాసిడ్స్, సాలిసిలిక్ యాసిడ్ వంటి దీనాలు చర్మంపై పేరుకుపోయిన మృతకణాలను తొలగించి.. చర్మాన్ని క్లీన్‌గా ఉంచుతాయి. అయితే ఈ ప్రొడెక్ట్స్‌ను కంబైన్ చేసి స్కిన్‌కు అప్లై చేస్తే.. మంచిది కాదు. రెటినాల్, యాసిడ్స్ రెండూ చర్మంపై ఎక్స్‌ఫోలియేషన్ స్పీడ్ అప్ చేస్తాయి.

వీటిని ఒకే రొటీన్‌లో కలిపి వాడితే చర్మం చాలా పొడిగా మారుతుంది. చర్మం ఎర్రగా కందిపోవడం, మంట పుట్టడం,



చికాకు కలిగిస్తాయి. ముఖ్యంగా సున్నితమైన చర్మం ఉన్నవారు.. ఈ కాంబినేషన్‌కు దూరంగా ఉండాలి. రెటినాల్‌ను రాత్రి, యాసిడ్స్‌ను వేరే రోజుల్లో యూస్ చేస్తే మంచిది. చర్మం అలవాటు పడే వరకు తక్కువ మోతాదుతో ప్రారంభించాలి.

విటమిన్ సీ - రెటినాల్‌విటమిన్ సి చర్మానికి మంచి యాంటీఆక్సిడెంట్‌గా పనిచేస్తుంది. సూర్యరశ్మితో చర్మానికి కలిగే నష్టాన్ని నివారిస్తుంది, చర్మాన్ని కాంతివంతంగా మారుస్తుంది. రెటినాల్ చర్మ కణాల మార్పిడి ప్రక్రియకు తోడ్పడుతుంది. అయితే ఈ రెండింటినీ ఒకేసారి ఉపయోగిస్తే కొందరిలో చర్మంపై చికాకు, మంట ఎదురవుతాయి. విటమిన్ సి కు ఒక నిర్దిష్టమైన జూన లెవెల్ అవసరం.సాలిసిలిక్ యాసిడ్ - బెంజాయిల్ పెరాక్సైడ్‌మొటిమల సమస్యతో బాధపడేవారు సాలిసిలిక్ యాసిడ్, బెంజాయిల్ పెరాక్సైడ్ ఉన్న ప్రొడక్ట్స్‌ను ఎక్కువగా వాడుతుంటారు. సాలిసిలిక్ యాసిడ్ చర్మ రంధ్రాల్లో పేరుకుపోయిన నూనె, మృతకణాలను తొలగిస్తుంది. బెంజాయిల్ పెరాక్సైడ్ మొటిమలకు కారణమయ్యే బ్యాక్టీరియాను తగ్గించడానికి సహాయపడుతుంది. అయితే ఈ రెండింటినీ ఎక్కువ డోస్‌లో ఒకేసారి ఉపయోగిస్తే చర్మం పొడిబారడం, మంట, ఎర్రదనం వంటి సమస్యలు ఎదురవుతాయి. ముఖ్యంగా సున్నితమైన చర్మం ఉన్నవారు జాగ్రత్తగా ఉండాలి.విటమిన్ సీ - గ్లైకోలిక్ యాసిడ్‌చర్మంపై నల్లమచ్చలు తగ్గించడానికి, ముఖం కాంతివంతంగా మార్చడానికి విటమిన్ సి సీరమ్ ఎఫెక్టివ్‌గా పనిచేస్తుంది. మరోవైపు గ్లైకోలిక్ యాసిడ్ చర్మంపై పేరుకుపోయిన మృతకణాలను తొలగించడానికి హెల్ప్ అవుతుంది. అయితే ఈ రెండింటినీ ఒకేసారి అప్లయ్ చేస్తే.. చికాకు కలగవచ్చు. ఈ రెండూ కలిసినప్పుడు చర్మం జూన లెవల్స్ దెబ్బతిని.. మంట, ఎర్రదనం, పొడిబారడం వంటి సమస్యలు వస్తాయి. అందుకే విటమిన్ సి సీరమ్‌ను ఉదయం, గ్లైకోలిక్ యాసిడ్‌ను రాత్రి ఉపయోగించడం మంచిది. కొత్తగా ఈ పదార్థాలను ఉపయోగించేవారు ఒక్కో ప్రొడక్ట్‌ను విడివిడిగా వాడటం అలవాటు చేసుకోవాలి.

మల్టిపుల్ యాసిడ్స్..చాలా మంది ముఖాన్ని తెల్లగా మార్చుకోవడానికి, మొటిమల మచ్చలు పోగొట్టడానికి ఒకే రొటీన్‌లో గ్లైకోలిక్ యాసిడ్, సెలూసిలిక్ యాసిడ్, లాక్టిక్ యాసిడ్ లాంటి వేర్వేరు యాసిడ్స్ ఉన్న క్లెన్సర్లు, టోనర్లు, సీరమ్స్ అన్నీ కలిపి వాడుతుంటారు. ఇలా చేస్తే.. చర్మం రక్షణ పొర దెబ్బతింటుంది. చర్మం చాలా పల్చబడిపోయి, గాలిలోని ధూళికి కూడా అలెర్జీ అయ్యేంత సెన్సిటీవ్ అవుతుంది. ముఖం ఎప్పుడూ మంట పుడుతుంది. మీ స్కిన్‌కు తగ్గ మంచి యాసిడ్ ప్రొడక్ట్‌ను రొటీన్‌లో యాడ్ చేసుకోండి. ప్రొడక్ట్స్ కొనేముందు వాటిపై ఉన్న ఇంగ్రిడియెంట్స్ లిస్ట్‌ను చెక్ చేయాలి.విటమిన్ సీ - కాపర్ పెప్టైడ్స్‌చర్మం యవ్వనంగా కనిపించడానికి, ముడతలు తగ్గించడానికి పెప్టైడ్స్ ఉన్న స్కిన్ కేర్ ప్రొడక్ట్స్‌ను ఉపయోగిస్తుంటారు. వీటిలో కాపర్ పెప్టైడ్స్ కూడా ఒకటి. అయితే కొన్ని ఫార్ములేషన్లలో విటమిన్ సి, కాపర్ పెప్టైడ్స్‌ను ఒకేసారి వాడితే.. వాటి స్థిరత్వం, పనితీరుపై ఎఫెక్ట్ పడే అవకాశం ఉంది. ఈ రెండింటినీ తప్పనిసరిగా కలిపి ఉపయోగించాల్సిన అవసరం లేదు. రెండింటినీ స్కిన్ కేర్ రొటీన్‌లో చేర్చాలనుకుంటే ఉదయం విటమిన్ సి, రాత్రి కాపర్ పెప్టైడ్స్ వాడటం మంచిది.ముఖ్య గమనిక: ఈ కథనంలోని సమాచారం కేవలం అవగాహన కోసం మాత్రమే. కొన్ని అధ్యయనాలు, కొందరు నిపుణులు పేర్కొన్న అంశాల ఆధారంగా తెలియజేశాము. వీటిని పాటించే ముందు నిపుణుల సలహా తీసుకోండి. అలాగే వీటిని పాటించడం, పాటించకపోవడం పూర్తిగా మీ వ్యక్తిగత విషయం. వీటిని ఎంత వరకు విశ్వసించాలనేది కూడా పూర్తిగా మీ వ్యక్తిగత విషయం. సమయం తెలుగు వీటిని ధృవీకరించడం లేదు.

నిద్రపట్టక సతమతమవుతున్నారా బాదంపప్పులు తినండి, అయితే కొన్ని ఫాలో అయితేనే రిజల్ట్ ఉంటుంది మరి



నిద్ర లేకపోతే ఎంత ఇబ్బందిగా ఉంటుందో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. దీని వల్ల ఇబ్బందిగా అనిపించడమే కాదు, ఆరోగ్య, మానసిక సమస్యలు కూడా వస్తాయి. అందుకే కంటినిండా నిద్రపోవడం మంచిదని సూచిస్తారు. అయితే, ఇప్పుడున్న పరిస్థితుల్లో చాలా మంది నిద్ర కరువే అయింది. ఆఫీసుల్లో ఒత్తిళ్ళు, క్షణం తీరిక లేని పనులు ఈ కారణాలన్నింటి వల్ల నిద్ర సరిగా ఉండట్లేదు. దీంతో సమస్యకి చెక్ పెట్టేందుకు పరిశోధనలు జరుపుతున్న శాస్త్రవేత్తలు దానికి విరుగుడుగా బాదంపప్పు తినండని సూచిస్తున్నారు. బాదంపప్పు ఆరోగ్యానికి ఎంత మంచిదో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. అందుకే, రోజూ వీటిని తీసుకోమని సూచిస్తారు ఎక్స్‌పర్ట్స్. అధ్యయనాల ప్రకారం బాదం పప్పు తినడం వల్ల బరువు తగ్గడం దగ్గర్నుంచి గుండె ఆరోగ్యం మెరుగవ్వడం, రక్తంలో చక్కెర కంట్రోల్ అవ్వడం వంటి ఎన్నో లాభాలు ఉన్నాయి. అందుకే, దీనిని తీసుకోమని సూచిస్తాయి. తాజా అధ్యయనాలు నిద్రలేమి సమస్యని కూడా బాదంపప్పు దూరం చేస్తాయని సూచిస్తున్నాయి. ఫ్రాంటియర్స్ ఇన్ న్యూట్రిషన్ జర్నల్‌లో పబ్లిష్ అయిన అధ్యయనంలో రోజూ బాదంపప్పు తింటే నిద్ర నాణ్యత మెరుగ్గా మారుతుందని తెలిపారు. దీని గురించి ముఖ్య విషయాలని చూద్దాం. పరిశోధనలో నిద్ర సమస్యలతో బాధపడే 175 మంది పెద్దవారిపై అధ్యయనం జరిపారు పరిశోధకులు. ఇందులో రోజు వారికి 60 గ్రాముల చొప్పున అంటే సుమారు 50 బాదం పప్పులు ఇచ్చారు. మరో గ్రూపుకి సమాన కేలరీలు ఉండే స్నాక్స్ ఇచ్చారు. ఇలా 20 వారాల పాటు పరిశోధనలు జరిపారు. ఇందులో ఆశ్చర్యకర విషయాలు తెలిశాయి. పరిశోధనలో బాదంపప్పు తిన్నవారిలో నిద్ర సామర్థ్యం మెరుగ్గా మారినట్లుగా గుర్తించారు. అంతేకాకుండా త్వరగా నిద్రలోకి జారుకున్నట్లుగా, నిద్ర మధ్యలో మెలకువ రావడం వంటి సమస్యలు తగ్గినట్లుగా పరిశోధకులు గుర్తించారు. బాదంపప్పుల్లో మెగ్నీషియం, ట్రిప్టోఫాన్ సహా సాధారణ నాడీ వ్యవస్థ పనితీరు, మొత్తం ఆరోగ్యానికి మేలు చేసే పోషకాలు ఉన్నాయి. మెగ్నీషియం నాడీ వ్యవస్థ కండరాల పనితీరుని మెరుగ్గా చేస్తుంది. అయితే, ట్రిప్టోఫాన్‌ని శరీరం సెరటోనిన్, మెలటోనిన్‌లని ఉత్పత్తి చేస్తుందని, దీని వల్ల నిద్ర సమస్యలు దూరమవుతాయని చెబుతున్నారు పరిశోధకులు.బాదంపప్పు తినడానికి నిద్రకి సంబంధం ఏంటనే విషయంపై క్షుణ్ణంగా పరిశోధించగా బాదంపప్పు తినడం వల్ల రాత్రి నిద్రకు సాయపడే మెలటోనిన్ హార్మోన్ లెవల్స్ పెరిగినట్లుగా గుర్తించారు. దీని వల్ల చక్కగా నిద్రపట్టినట్లుగా గుర్తించారు. కాబట్టి, నిద్ర సమస్యలతో బాధపడేవారు చక్కగా బాదంని తినడం అలవాటు చేసుకోవడం మంచిది.అయితే, నిద్రకి మేలు చేస్తుందని, ఇతర లాభాలు ఉన్నాయి కదా అని ఎక్కువగా నట్స్ తినడం సరికాదు. బాదంపప్పులో పోషకాలు ఎక్కువగా ఉన్నప్పటికీ కేలరీలు కూడా ఎక్కువగా ఉంటాయి. కాబట్టి, మీరు వీటిని సరైన మోతాదులో తీసుకోవాలి. వీటిని తిన్నప్పుడు మీ కేలరీల కౌంట్‌ని చూసుకోవాలి. దీనికోసం మీరు డైటీషియన్ కలవడం మంచిది.అయితే, నిద్ర సమస్యల్ని దూరం చేయడానికి కేవలం బాదంపప్పులు మాత్రమే ఆధారపడొద్దు. దీంతో పాటు ఒత్తిడిని తగ్గించుకోవాలి. కెఫిన్ తీసుకోవడాన్ని తగ్గించాలి. రోజూ శరీరం అలసిపోయేలా ఫిజికల్ వర్కౌట్స్ చేయాలి. రాత్రుళ్ళు త్వరగా డిన్నర్ చేయాలి. పడుకునే ముందు ఫోన్స్, గ్యాడ్జెట్స్, స్క్రీన్ టైమ్‌ని తగ్గించాలి. అలానే గోరువెచ్చని నీటితో స్నానం చేయడం వంటివన్నీ నిద్ర సమస్యల్ని దూరం చేస్తాయి. పడుకునే రూమ్ కూడా ప్రశాంతంగా ఉండి మరీ వెలుతురు లేకుండా ఉంటే నిద్ర మధ్యలో లేవడం వంటి సమస్యలు ఉండవు.ముఖ్య గమనిక: ఈ కథనంలోని సమాచారం కేవలం అవగాహన కోసం మాత్రమే. కొన్ని అధ్యయనాలు, కొందరు నిపుణులు పేర్కొన్న అంశాల ఆధారంగా తెలియజేశాము. వీటిని పాటించే ముందు నిపుణుల సలహా తీసుకోండి. అలాగే వీటిని పాటించడం, పాటించకపోవడం పూర్తిగా మీ వ్యక్తిగత విషయం. వీటిని ఎంత వరకు విశ్వసించాలనేది కూడా పూర్తిగా మీ వ్యక్తిగత విషయం. సమయం వీటిని ధృవీకరించడం లేదు.?

నాగుల చవితి 2026 రోజు నైవేద్యానికి సజ్జలు త్వరగా మొలకెత్తాలంటే పాటించాల్సిన చిట్కాలు!

కార్తీక మాసంలో వచ్చే పర్వదినాలలో నాగులచవితికి ఒక ప్రత్యేక స్థానం ఉంది. ఈ రోజున నాగదేవతను భక్తిశ్రద్ధలతో పూజించి, పుట్టలో పాలు పోసి మొక్కులు చెల్లించుకోవడం మన సంప్రదాయం. నాగుల చవితి వేడుకల్లో భాగంగా పుట్టలో పూజతో పాటు సజ్జలను నైవేద్యంగా సమర్పించడం అనాదిగా వస్తున్న ఆచారం. సజ్జలు నాగదేవతకు ఎంతో ప్రీతిపాత్రమైనవిగా భావిస్తారు. అయితే కొన్నిసార్లు.. సజ్జలను నానబెట్టిన వెంటనే మొలకలు రావు. వాటిని ఏ సమయంలో నానబెట్టాలి, ఎంతసేపు నీటిలో ఉంచాలి, ఏ పద్ధతిలో కడితే త్వరగా మొలకలు వస్తాయి అనే విషయాలు చాలామందికి తెలియవు. సరైన పద్ధతి పాటించకపోతే గింజలు మొలకెత్తకపోగా, తేమ కారణంగా కుళ్లిపోయే అవకాశం కూడా ఉంటుంది. అందుకే కొన్ని చిన్న చిన్న చిట్కాలు పాటిస్తే తక్కువ సమయంలోనే సజ్జలకు మొలకలు వచ్చేలా చేసుకోవచ్చు. మరి నాగుల చవితికి సజ్జలు చక్కగా మొలకెత్తాలంటే ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి, వాటిని రెడీ చేసుకోవడానికి సరైన పద్ధతులేంటో ఈ స్టోరీలో వివరంగా తెలుసుకుందాం.రూ.కోటి జీతం వస్తున్నా.. ఇంకా మధ్యతరగతి బతుకే.. అమెరికాలో ఖర్చులపై భారతీయ మహిళ ఆవేదన.. వైరల్ వీడియో

ఏపీ గ్రామ పంచాయతీ ఎన్నికలు.. సర్పంచ్ ఏకగ్రీవం చేస్తే అదిరిపోయే ఆఫర్లు, ఏకంగా రూ.కోట్లలో!

ముంచుకొస్తున్న మూడో తుఫాన్... పంజా విసరడానికి రెడీ అవుతున్న 'అక్వాన్'

ఓటీటీలోకి వచ్చేసిన రజినీ లేటెస్ట్ బ్లాక్‌బస్టర్ 'జైలర్ 2'.. కానీ ఫ్యాన్స్‌కు మాత్రం నిరాశే



మంచి నాణ్యమైన సజ్జలను ఎంచుకోవాలిసజ్జలు త్వరగా మొలకెత్తాలంటే ముందుగా మంచి నాణ్యత ఉన్నవి ఎంచుకోవాలి. పాతవి, విరిగిపోయినవి, తేమగా ఉన్నవి, పురుగులు పట్టినవి కాకుండా తాజాగా ఉన్న సజ్జలను తీసుకోవాలి. పాత సజ్జల కంటే కొత్త సజ్జలు త్వరగా మొలకలు ఎత్తుతాయి.వీలైనంత వరకు మొలకలు రావడానికి అనువైన పూర్తి గింజలను ఎంచుకోవడం మంచిది. ముందుగా సజ్జల్లో రాళ్లు, దుమ్ము, ఇతర వ్యర్థాలు లేకుండా శుభ్రం చేసుకోవాలి. తర్వాత మంచి నీటితో రెండు మూడు సార్లు కడగాలి. ఇలా చేస్తే గింజలపై ఉండే దుమ్ము, మలినాలు తొలగిపోతాయి.సరిపడా సమయం వరకు నానబెట్టాలి

సజ్జలు త్వరగా మొలకెత్తడానికి వాటిని సరిపడా సమయం వరకు నానబెట్టడం చాలా ముఖ్యం. శుభ్రం చేసిన సజ్జలను ఒక గిన్నెలో వేసి అవి పూర్తిగా మునిగేంత నీటిని పోయాలి. సుమారు 6 నుంచి 8 గంటల పాటు నానబెట్టుకోవచ్చు. వాతావరణం, సజ్జల తాజాదనాన్ని బట్టి సమయం కొంత మారవచ్చు. మరీ ఎక్కువ సమయం నీటిలో ఉంచితే గింజలు పులిసిపోయే ప్రమాదం ఉంటుంది. కాబట్టి నానబెట్టిన తర్వాత నీటిని పూర్తిగా వంపేయాలి.

నానబెట్టిన సజ్జలను శుభ్రమైన కాటన్ వస్త్రంలో వేసి మూటలా కట్టాలి. వస్త్రం మరీ తడిగా ఉండకూడదు. కొద్దిగా తేమ ఉండేలా చూసుకోవాలి. తర్వాత ఈ మూటను గాలి ప్రసరణ ఉండే ప్రదేశంలో ఉంచాలి. సాధారణంగా 12 నుంచి 24 గంటల్లో చిన్న మొలకలు కనిపించవచ్చు. అయితే ఉష్ణోగ్రత, గింజల నాణ్యతను బట్టి మొలకెత్తే సమయం మారుతుంది.

మూలకుపడిన స్మార్ట్‌కార్డులు



హైదరాబాద్:హైదరాబాద్ సిటీ: హైదరాబాద్ జిల్లాలో స్మార్ట్ రేషన్‌కార్డుల పంపిణీ ఇంకా కొనసాగుతూనే ఉంది. కొంతమంది లబ్ధిదారులు పోర్టబిలిటీ కింద ఒక చోట రేషన్ సరుకులు తీసుకుంటుండగా, వారికి సంబంధించిన కార్డులు మరో చోట ఉంటున్నాయి. ఫలితంగా రూ.లక్షలు వెచ్చించి ప్రింటింగ్ చేయించిన కార్డులు షాపుల్లో మూలకుపడ్డాయి. కొందరు డీలర్లు సైతం తమ వద్ద ఉన్న కార్డులను పంపిణీ చేయడంలో అలసత్వం వహిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రజాపంపిణీ వ్యవస్థను ఆధునీకరించడంలో భాగంగా తెలంగాణ ప్రభుత్వం ఈ ఏడాది ఆగస్టు 15 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా స్మార్ట్ కార్డులను అందుబాటులోకి తీసుకొచ్చిన విషయం తెలిసిందే. ఈ మేరకు బ్యాంకులకు సంబంధించిన క్రెడిట్, డెబిట్ కార్డు సైజులో ముద్రించడంతో పాటు కార్డుపై క్యూఆర్ కోడ్‌ను పెట్టింది. కార్డులు అందుబాటులోకి వచ్చి మూడు నెలలు కావస్తున్నా.. ఇంకా పంపిణీ ప్రక్రియ పూర్తిస్థాయిలో చేయని పరిస్థితి నెలకొంది.ఇంకా 25 శాతం పెండింగ్ లోనే..జిల్లాలోని 16 మండలాల పరిధిలోని 683 రేషన్ దుకాణాలు న్నాయి. ఇందులో భాగంగా కార్డుల్లోని లెక్కల ప్రకారం మొత్తం 8,43,048 మంది లబ్ధిదారు లకు స్మార్ట్‌కార్డులను ప్రింట్ చేయించారు. ఈ క్రమంలో తొలుత సర్కిళ్లలోని సహాయ పౌరసరఫరాలశాఖ అధికారి కార్యాలయాన్ని సంప్రదించి అక్కడ అవసరమైన ఆధార్‌కార్డు, రేషన్‌కార్డు, ఇతర పత్రాలను సమర్పించి స్మార్ట్‌కార్డులను పొందాలని అధికారులు సూచించారు. అక్కడి ఆఫీసుకు వెళ్లి తీసుకోవడంలో చాలామంది ఆసక్తి చూపించకపోవడంతో కొన్ని రోజుల క్రితం వాటిని సంబంధిత డీలర్లకు అప్పగించారు. డీలర్ల నుంచి కార్డులు తీసుకెళ్లాలని సూచించి నప్పటికీ ఇంకా కొందరు పట్టించుకోవడం లేదని తెలుస్తోంది.పోర్టబిలిటీ కింద (ఇతర రేషన్ దుకాణాల నుంచి సరుకులు) తీసుకుంటున్న వారు తమ సొంత షాపుల వద్దకు వెళ్లకపోవడంతో కార్డులు వృథాగా పడి ఉన్నాయి. అధికారుల లెక్కల ప్రకారం జిల్లాలోని మొత్తం 8,43,048 కార్డు ల్లో ఇప్పటివరకు 6,28,000 పంపిణీ చేయ గా.. మరో 2,15,048 కార్డులు (25శాతం) పెండింగ్‌లో ఉన్నాయి. ఇందులో మహబూబ్‌న గర్, వనపర్తి, గద్వాల్ జిల్లాల నుంచి నగరానికి వచ్చి స్థిరపడిన వారు ఎక్కువగా ఉన్నట్లు తెలుస్తోంది. ముషీరాబాద్, ఆనీ?ఘనగర్, గోల్కొండ, తమ పరిధిలోని లబ్ధిదారులకు ఇవ్వాల్సిన కార్డులను తమ వద్దే ఉంచుకోవడంతో వాటికోసం కొందరు నిత్యం తిరుగుతున్న పరిస్థితి నెలకొంది. ఒక్కోసారి దుకాణాలు మూసి ఉండగా.. మరోసారి సరుకుల పంపిణీలో బిజీగా ఉన్నట్లు చెబుతున్నారని పలువురు వాపోతున్నారు. కార్డులు తీసుకెళ్లాలిస్మార్ట్ రేషన్‌కార్డులను ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి. ఇప్పటివరకు కర్డులు పొందని వారు తమకు సంబంధించిన రేషన్ దుకాణాలకు వెళ్లి తీసుకోవాలి.

రైస్ మిల్లర్లతో కాంగ్రెస్ ప్రభుత్వం కుమ్మక్కు?




నల్గొండ : రైస్ మిల్లర్లతో కాంగ్రెస్ ప్రభుత్వం కుమ్మక్కైందని బీఆర్ఎస్ నాయకులు) ఆరోపించారు. భువనగిరి మండలం అనాజీపూర్ నందనం నాగిరెడ్డి పల్లి గ్రామంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు జనగాం పాండు , రాష్ట్ర సర్పంచ్ పోరం వర్కింగ్ ప్రెసిడెంట్ జక్క రాఘవేందర్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భువనగిరి మండలం లో ప్రతి గ్రామంలో వడ్లు కొనుగోలు కేంద్రాలను భువనగిరి ఎమ్మెల్యే(మీూా) కుంభం అనిల్ కుమార్ రెడ్డి ప్రారంభించినా గాని 20 రోజులుగా వడ్లను కొనుగోలు చేస్తాలేరని ఆరోపించారు. రైస్ మిల్లర్లతో కుమ్మక్కై దళారీ వ్యవస్థకు కొమ్ముకాస్తుందని అన్నారు. కరెంట్ సరిగా లేక పంట పొలాలు ఎండిపోయాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ప్రభుత్వం దళారులకు రూ. 1800 నుంచి 1900 లకే కొనుగోలు చేస్తున్నారని వివరించారు. ఇంతవరకు కల్లాలకు భార్డన్ గోనె సంచులను పంపించలేదని ఆరోపించారు. వెంటనే కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీఎంపీపీ కేశవపట్నం రమేష్, మాజీ సింగల్ విండో చైర్మన్ బల్గురి మధుసూదన్ రెడ్డి, బీఆర్ఎస్ జిల్లా నాయకులు గోద శ్రీనివాస్ గౌడ్, మదర్ డైరీ డైరక్టర్ కస్తూరి పాండు, నందనం సర్పంచ్ నాగేల్లి గిరిజ రమేష్ గౌడ్, బీఆర్ఎస్ యువ నాయకులు మట్ట దానంజయ్య గౌడ్, మాజీ ఎంపీటీసీ రాసాల మల్లేష్ యాదవ్, బాత్క అశోక్ యాదవ్, బోల్లేపల్లి మాణిక్యం ,ఎలిమినేటి విఠల్ రెడ్డి, చింతల దేవేందర్ గౌడ్, బోల్లేపల్లి అశోక్, ఎదునూరి చంద్రయ్య ,మొలుగు నాగరాజు, మట్ట బాలకిష్ణ గౌడ్, రైతులు ఎలిమినేటి మధుసూదన్ రెడ్డి రెడ్డి, మల్లారెడ్డి , రవీందర్ రెడ్డి, సోముల వెంకట్ రెడ్డి,రైతులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

హైదరాబాద్‌లోని కూకట్‌పల్లి హౌసింగ్ బోర్డు భూముల వేలం.. స్థానికుల అభ్యంతరం



హైదరాబాద్, నవంబర్ 12: పేద ప్రజలకు గృహవసతి కల్పించాలనే ఉద్దేశంతో రైతుల నుంచి సేకరించిన భూ ముల్లో.. మిగిలిన భూమ ులను తెలంగాణ హౌసింగ్ బోర్డు వేలం వేస్తోంది. కాగా.. ప్రజా అవసరాల కోసం కేటాయించిన భూమిని ఎలా వేలం వేస్తారంటూ స్థానికులు, బీఆర్ఎస్, బీజేపీ నేతలు మండిపడుతున్నారు. ఈ నేపథ్యంలో భూముల వేలాన్ని భారీ పోలీస్ బందోబస్తు మధ్య నిర్వహిస్తున్నారు. కాగా.. ఈ వేలంపాట ఈ రోజు (గురువారం) రాత్రి వరకు కొనసాగనున్నట్లు అధికారులు వెల్లడించారు.కూకట్‌పల్లి హౌసింగ్ బోర్డులోని భూములను తెలంగాణ హౌసింగ్ బోర్డు వేలం వేస్తోంది. ఇప్పటికి 12 ప్లాట్లు వేలం కాగా.. రాత్రి వరకు వేలంపాట కొనసాగుతుందని అధికారులు తెలిపారు. హైకోర్టు ఆదేశాలతో 15వ ఫేజ్‌లో 2,696 గజాల భూమి మినహాయించి అన్ని భూములను వేలంపాట ద్వారా విక్రయిస్తున్నట్లు సంబంధిత అధికారులు వెల్లడించారు. కాగా.. హుడా లేఅవుట్ లేకుండానే భూముల విక్రయాలను నిర్వహిస్తున్నారని.. ప్రజా అవసరాల కోసం కేటాయించిన భూములను ఎలా వేలం వేస్తారని బీఆర్ఎస్, బీజేపీ నేతలు మండిపడుతున్నారు. ఈ నేపథ్యంలో వేలంపాటను భారీ బందోబస్తు మధ్య నిర్వహిస్తున్నారు.

'హైడ్రా కమిషనర్, మేడ్చల్ కలెక్టర్‌లు కోర్టుకు హాజరయ్యేలా చర్యలు తీసుకోండి'



హైదరాబాద్:అధికారిక విధుల్లో తీరిక లేకుండా పని చేస్తున్నాననే నెపంతో కోర్టు ధిక్కరణ కేసుల్లో వ్యక్తిగత హాజరు నుంచి మినహాయింపు కోరడం సరికాదని హైకోర్టు వెల్లడించింది. కోర్టు ధిక్కరణ పిటిషన్‌కు సంబంధించిన అంశాలపై వివరణ ఇవ్వాల్సిన బాధ్యత సంబంధిత అధికారులదేనని స్పష్టం చేసింది. వేర్వేరు కేసుల్లో హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్, మేడ్చల్-మల్కాజిగిరి కలెక్టర్ మనుచౌదరిలను వ్యక్తిగతంగా కోర్టు ముందు హాజరుపరిచేందుకు చర్యలు తీసుకోవాలని డీజీపీ, పోలీస్ కమిషనర్లకు హైకోర్టు బుధవా రం ఆదేశాలు జారీ చేసింది.అధికారులు వ్యక్తిగ తంగా హాజరు కావాలిరంగారెడ్డి జిల్లాలోని శంషాబాద్ గ్రామ సర్వే నెం.626/2ఏఏలో భూమి స్వాధీనానికి సంబంధించి ఈ నెల 11న హైడ్రా కమిషనర్ రంగనాథ్, తహసీల్దార్ అమరలింగం వ్యక్తిగతంగా హాజరు కావాలని హైకోర్టు ఆదేశించింది. అయితే అధికారులు మినహాయింపు కోరడంపై న్యాయమూర్తి అసంతృప్తి వ్యక్తం చేశారు.కోర్టు ఆదేశాలకు విరుద్ధంగా భూమిని స్వాధీనం చేసుకోవడంపై తాజమలుద్దీన్ అలియాస్ మొయినుద్దీన్ దాఖలు చేసిన కోర్టు ధిక్కరణ పిటిషన్‌పై జస్టిస్ సీవీ భాస్కర్ రెడ్డి బుధవారం విచారణ చేపట్టారు. నిషేధిత జాబితా నుంచి భూమిని తొలగించాల ంటూ పిటిషనర్ దాఖలు చేసిన దరఖాస్తు పెండింగ్‌లో ఉండగానే భూమిని స్వాధీనం చేసుకోవడంపై అధికారి వ్యక్తిగతంగా హాజరై వివరణ ఇవ్వాలని ఆదేశించినప్పటికీ మినహాయింపు కోరడాన్ని న్యాయమూర్తి తప్పుపట్టారు. మినహాయిం పు ఇవ్వాలని విజ్ఞప్తిఎల్‌నినో తీవ్ర ప్రభావం కారణంగా విచ్చ లవిడిగా బోర్లు వేస్తున్నారని, బోర్‌హోల్స్‌ను పరిశీలించి వాటిపై చర్యలు తీసుకో వడంలో నిమగ్నమై ఉన్నం దున హాజరు నుంచి మిన హాయింపు ఇవ్వాలని హైడ్రా కమిషనర్ విజ్ఞప్తి చేశారు. అయితే రంగనాథ్ దాఖలు చేసిన పిటిషన్‌ను న్యాయమూర్తి తిరస్కరిం చారు. ఈ నెల 17న కమిషనర్ రంగనాథ్ వ్యక్తిగతంగా హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని డీజీపీని ఆదేశించారు. మల్కాజిగిరి కలెక్టర్‌ను ఆదేశించినాబాచుపల్లి భూములకు సంబంధించి ఇచ్చిన ఉత్తర్వులను అమలు చేయకపోవడంతో 2025లో కోడూరు అర్జునరావు దాఖలు చేసిన ధిక్కార పిటిషన్‌ను జస్టిస్ సీవీ భాస్కర్ రెడ్డి బుధవారం విచారణ చేపట్టారు. తెలంగాణ భూ సంస్కరణల చట్టం కింద పిటిషనర్?కు సంబంధించిన భూమిని స్వాధీనం చేసుకోవడంపై వ్యక్తిగతంగా హాజరై వివరణ ఇవ్వాలని మేడ్చల్ కలెక్టర్‌ను ఆదేశించినా ఆయన హాజరు కాలేదు.కలెక్టర్ ఎన్నికల అధికారిగా, ప్రత్యేక సమగ్ర సవరణ (సర్?) కార్యక్రమంలో తీరిక లేకుండా ఉన్నందున హాజరు కాలేకపోతున్నానని మినహాయింపు కోరడంఅర్జునరావు దాఖలు చేసిన ధిక్కార పిటిషన్‌ను జస్టిస్ సీవీ భాస్కర్ రెడ్డి బుధవారం విచారణ చేపట్టారు. తెలంగాణ భూ సంస్కరణల చట్టం కింద పిటిషనర్?కు సంబంధించిన భూమిని పై న్యాయమూర్తి అసహనం వ్యక్తం చేశారు. అధికారిక విధులతో బిజీగా ఉన్నారన్న కారణం, వ్యక్తిగత హాజరు నుంచి మినహాయింపు ఇవ్వడానికి సరిపోదని అన్నారు. ఆయనకు ఇప్పటికే రెండుసార్లు మినహాయింపు ఇచ్చారన్న విషయాన్ని పరిగణనలోకి తీసుకోవాలన్నారు. కలెక్టర్ అభ్యర్థనను తిరస్కరించారు. కోర్టు ధిక్కరణ పిటిషన్‌పై విచారణను ఈ నెల 25కు వాయిదా వేశారు. ఆరోజు కలెక్టర్ హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని మల్కాజిగిరి పోలీస్ కమిషనర్‌ను ఆదేశించారు.

'ఈ క్రైమ్ ఎవరు చేసి ఉంటారో కొంచెం చెప్పు' - 'పోలీస్ జీపీటీ' వచ్చేస్తోంది!



హైదరాబాద్ : సాంకేతిక పరిజ్ఞానం వినియోగంలో ముందుంటున్న తెలంగాణ పోలీసులు మరో ఆధునిక సాంకేతికతను తమ శరనిధిలో చేర్చుకున్నారు. అదే 'పోలీస్ జీపీటీ - ఆఫ్‌లైన్ ఏఐ ఇన్వెస్టిగేషన్ అసిస్టెంట్ ఫర్ పోలీస్ ఆఫీసర్స్'. 'చాట్ జీపీటీ' గురించి విన్నాం కానీ, ఈ పోలీస్ జీపీటీ ఏంటి? అని అనుకుంటున్నారా? ఇదే ఇప్పుడు నేర పరిశోధనలో తెలంగాణ పోలీసులకు అత్యంత నమ్మకమైన నేస్తం కాబోతోంది.కచ్చితత్వానికి, ప్రామాణికతకు పెద్దపీట వేస్తూ క్షేత్రస్థాయిలో దర్యాప్తు అధికారులకు దారి చూపే మార్గదర్శిగా నిలవబోతోంది. నేరం జరిగిన అనంతరం ఎఫ్ఐఆర్ నమోదు చేయడం దగ్గరి నుంచి దర్యాప్తు పూర్తి చేసి న్యాయస్థానంలో అభియోగపత్రం నమోదు చేయడం వరకు అన్నీ తానై అంతా దగ్గరుండి సలహాలు, సూచనలు ఇవ్వనుంది. 'ఆస్క్ ఏ క్వశ్చన్ - రీడ్ ఏ డాక్యుమెంట్ - చెక్ ది సోర్స్' అనేది దీని నినాదం. తెలంగాణ పోలీస్ శాఖలో దీన్ని మరో సాంకేతిక విప్లవం అని భావిస్తున్నారు.కచ్చితత్వంతో సమాచారం ఇచ్చేలాచాట్ జీపీటీ ఓపెన్ ఏఐ అనే సంస్థ అభివృద్ధి చేసిన కృత్రిమ మేధస్సుతో కూడిన సంభాషణాత్మక చాట్‌బాట్. వినియోగదారులు అడిగే ప్రశ్నలను సహజ భాషలో అర్థం చేసుకొని మనిషి మాట్లాడినట్లుగానే సమాధానం ఇచ్చే పరిజ్ఞానం దీని సొంతం. ఇదే పనిని ఇప్పుడు తెలంగాణ పోలీస్ శాఖ అంతర్గతంగా అందుబాటులోకి తెచ్చుకున్న సరికొత్త చాట్‌బాట్ చేయబోతోంది.సాధారణంగా చాట్ జీపీటీ మనం అడిగిన సమాచారాన్ని అంతర్జాలంలో నుంచి వెతికి ఇస్తుంది. ఒకవేళ అంతర్జాలంలో తప్పుడు సమాచారం ఉంటే? చాట్ జీపీటీ దాన్నే అందిస్తుంది. పోలీస్ జీపీటీ మాత్రం అలా కాదు. నేర పరిశోధన గాడి తప్పకుండా ఉండేందుకు అత్యంత కచ్చితత్వంతో సమాచారం అందించేలా దాన్ని రూపొందించారు. క్షేత్రస్థాయిలో దర్యాప్తునకు ప్రధాన ఆధారంగా నిలుస్తున్న స్టేషన్ రైటర్లు, కానిస్టేబుళ్లు, ఎస్సైలు, సీఐల వరకు దీన్ని వినియోగించేలా రూపొందిస్తున్నారు.టీజీ స్పార్క్‌కు బాధ్యతలుప్రస్తుత పరిస్థితు లకు అనుగుణంగా దీని అవసరాన్ని గుర్తించిన డీజీపీ సీవీ ఆనంద్, ఆ బాధ్యతను టీజీ స్పార్క్‌కు అప్పగించారు. ఈ చాట్‌బాట్‌కు పోలీసింగ్ మాన్యువల్, ఎస్ఓపీలు, పోలీస్ శాఖ అంతర్గత సర్క్యులర్‌లతో పాటు బీఎన్ఎస్, బీఎన్ఎస్ఎస్, బీఎస్ఏ చట్టాలను మాత్రమే ఇన్‌పుట్‌లుగా అందించారు. తద్వారా దర్యాప్తు అధికారులకు అవసరమైన సమాచారాన్ని కచ్చితత్వంతో ఈ నాలెడ్జ్ బేస్ నుంచే అందించేలా ఇది రూపొందింది. ఇలా చేయడం వల్ల పోలీస్ శాఖలోని అంతర్గత సమాచారం బయటకు రాకుండా ఉండనుంది.శిక్షల శాతం పెరగనుందా?నేర పరిశోధనను మరింత చురుకుగా, న్యాయస్థానాల్లో అభియోగాలను రుజువు చేయడం, తద్వారా శిక్షల శాతం పెంచేందుకు ఈ పరిజ్ఞానం దోహదపడుతుందని పోలీస్ ఉన్నతాధికారులు భావిస్తున్నారు. తెలంగాణలో ప్రస్తుతం శిక్షల శాతం 40లోపే ఉంటోంది.పనితీరు ఎలా ఉంటుందంటే? ఏదైనా సంఘటనపై నేర పరిశోధన గురించి పోలీస్ జీపీటీని అడిగితే ఎలాంటి 'ప్రామాణిక కార్యాచరణ విధానాన్ని అనుసరించాలనే సమాచారం ఇస్తుంది. ఏదైనా ఫైల్‌ను అప్‌లోడ్ చేస్తే అందులోని ఫొటోలను, టెక్స్ట్?ను స్కాన్ చేసి అన్వేషిం చదగిన అంశంగా మార్చుతుంది. తాను ఇచ్చిన ప్రతి సమాధా నానికి ఏ డాక్యుమెంట్ ఆధారంగా నిలిచిందో చూపిస్తుంది.


ఖాజాగూడ భూదోపిడీలో పెద్దల హస్తం.. రక్షించాల్సిన సర్కారే భక్షిస్తున్న వైనం



హైదరాబాద్: శేరిలింగంపల్లి మండలం ఖాజాగూడలోని సర్వేనంబర్ 20/1లోని 3.17 ఎకరాల భూదోపిడీ వెనుక ప్రభుత్వ పెద్దల హస్తం ఉన్నదని ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్‌కుమార్ సంచలన ఆరోపణలు చేశారు. వెయ్యికోట్ల విలువైన బీసీ స్టడీసర్కిల్ స్థలాన్ని సస్‌ఇన్‌ఫ్రాకు కట్టబెట్టి రేవంత్ ప్రభుత్వం చారిత్రక ద్రోహం చేసిందని ధ్వజమెత్తారు. హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో బుధవారం బీఆర్ఎస్ నేత కురువ విజయ్‌తో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు.రంగారెడ్డి జిల్లా కలెక్టర్ 2020 జనవరి 13న రాసిన లేఖలో సాస్ సంస్థ అసధికారికంగా ఆక్రమించిందనే కారణంతో 1.93 కోట్ల జరిమానా విధించి ఖాళీ చేయించారని గుర్తుచేశారు. నారాయణరెడ్డి కలెక్టర్‌గా ఉన్నప్పుడూ 2025 నవంబర్ 1న 22-ఏలో చేర్చారని చెప్పారు. కానీ ప్రభుత్వ పెద్దల అండతో టైటిల్ వెరిఫికేషన్ లేకుండా హెచ్ఎండీఏ, జీహెచ్ఎంసీ, హైడ్రా పరిధిలో అనుమతులిచ్చి, హైరైజ్డ్ భవన నిర్మాణాలు చేపట్టారని ఆరోపించారు. ఈ భూ దోపిడీపై జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, బీజేపీ నేత కొండా విశ్వేశ్వర్‌రెడ్డి.. సీఎస్, సీసీఎల్ఏ, హైడ్రాకు లేఖలు రాసినా ప్రభుత్వంలో చీమ కుట్టినట్యినా లేకపోవడం సిగ్గుచేటని పేర్కొన్నారు.

లిడ్‌క్యాప్ భూముల స్వాహాగచ్చిబౌలి మలం చెరువు ఎదురుగా, దుర్గం చెరువు వెనుక ఉన్న లిడ్‌క్యాప్ (టీజీ లిప్‌కో)కు చెందిన ఆరెకరాల పైచిలుకు 6 వేల కోట్ల విలువైన భూమిని అపర్ణ, వంశీరామ్ బిల్డర్స్‌కు కట్టబెట్టారని దాసోజు నిప్పులు చెరిగారు. ఏక్తా మాల్ పేరిట మొదట ఎకరం తీసుకొని, తర్వాత దాన్ని రియల్ ఎస్టేట్ ప్రాజెక్ట్‌గా మార్చడానికి మిగతా భూమిని కూడా ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించారని దుయ్యబట్టారు.

అక్రమాస్తుల కేసులో డీఎస్పీ భీమ్ రెడ్డికి షాక్.. బినామీ ఆస్తుల అటాచ్



హైదరాబాద్, : నగరంలో ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో సస్పెన్షన్‌లో ఉన్న డీఎస్పీ సంకిరెడ్డి భీమ్ రెడ్డికి ఆదాయపు పన్ను శాఖ అధికారులు షాక్ ఇచ్చారు. ఆయనకు చెందినవిగా భావిస్తున్న బినామీ ఆస్తులపై కీలక చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో సుమారు రూ.59.4 లక్షల విలువైన ఆస్తులను అధికారులు అటాచ్ చేశారు.సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు పరిధిలోని ముత్తంగి బృందావన్ గార్డెన్స్‌లో 200 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్న రెండు ఇళ్లను గుర్తించి జప్తు చేశారు. రికార్డుల్లో ఒక్కో ఇంటి విలువ రూ. 14.2 లక్షలుగా నమోదైనట్లు అధికారులు గుర్తించారు. ఈ ఇళ్లను జీపీఆర్ హౌసింగ్ ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్ జి.కల్యాణ్ బాబు 2023 జూలైలో ఇంద్రకిరణ్‌కు గిఫ్ట్‌గా ఇచ్చినట్లు ఐటీ విచారణలో వెల్లడైంది. అనంతరం ఎలాంటి నగదు చెల్లింపులు జరగకుండానే ఇళ్లను ఇంద్రకిరణ్ పేరుతో బదిలీ చేసినట్లు అధికారులు ఆధారాలు సేకరించారు. ఇంద్రకిరణ్ రెడ్డి ఇచ్చిన వాంగ్మూలం ఆధారంగా ఈ ఆస్తుల వెనుక అసలు లబ్ధిదారుడు డీఎస్పీ భీమ్ రెడ్డేనని అధికారులు గుర్తించినట్లు సమాచారం.

ఇందిరమ్మ ఇళ్లలో కొత్త ట్రెండ్ - ఇల్లు కట్టడానికి కేవలం 20 రోజులే!



హైదరాబాద్ : ఇంటిని నిర్మించారు. రంగారెడ్డి జిల్లా షాబాద్ మండల కేంద్రంలో మోడల్ ఇందిరమ్మ ఇంటిని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య ప్రారంభించారు. కాల్జన్ ఫౌండర్మ్ టెక్నాలజీ సహాయంతో కేవలం 15 నుంచి 20 రోజుల్లోనే ఇంటి నిర్మాణాన్ని పూర్తి చేసే విధంగా ఈ మోడల్ ఇంటిని రూపొందిం చారు.ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం ప్రభుత్వం రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందిస్తోందని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య తెలిపారు. కాల్జన్ సంస్థ ఆధు నిక సాంకేతిక పరిజ్ఞానంతో అదే రూ.5 లక్షలతోనే ఇంటిని నిర్మించి ఇస్తుందని పేర్కొన్నా రు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారు లు ఈ మోడల్ ఇంటిని పరిశీలి ంచాలని కోరారు. ఈ టెక్నాలజీ వినియోగాన్ని పరిశీలన చేయాలని సూచించారు కాల్జన్, రాపిడ్ కాన్ అనే సంస్థలు సొంత టెక్నాలజీతో ఆధునిక పద్ధతిలో రంగా రెడ్డిలోని షాబాద్?లో మోడల్ ఇందిరమ్మ ఇంటిని నిర్మించడం జరిగింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేదరికంతో ఇబ్బందులు పడుతున్న కుటుం బాలకు ఇల్లు అందించాలని ఆకాంక్షిస్తున్నాయి - కాలె యాదయ్య, చేవెళ్ల ఎమ్మెల్యే15 నుంచి 20 ఏళ్లు గ్యారెంటీఆధునిక ట్రీల్ ఇన్‌ప్లయెన్స్ ఫామ్‌వర్క్ టెక్నాలజీని ఉపయోగించి, ఇందిరమ్మ ఇళ్ల నమూనాలో తమ సంస్థ ఇళ్లను నిర్మిస్తుందని కాల్జన్? యజమాని కార్తీక్ తెలిపారు. ఒక్కో ఇంటిని రూ.5 లక్షల వ్యయంతో 15 నుంచి 20 రోజుల్లో పూర్తి చేసి అందిస్తామన్నారు. నిర్మాణంలో ప్రత్యేక ఉత్పత్తులతోపాటు మోనోలిథిక్ కాంక్రీట్ విధానాన్ని ఉపయోగిస్తున్నట్లు వివరించారు.

Printed Published and Owned by Godishala Somaiah Published from H.No 15-76 (V&M)Medipally,(Dist) Medchal Malkajgiri - 500098. Printed at Sree Sesha Sai Enterprises,Plot no 19, IDA Balanagar, Hyderabad Editor: Godishala Somaiah,email: nhnews24@gmail.com ,ph : 9912580066 RNI APTEL/2012/45237